RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:150 హైదరాబాద్, బుధవారం, 11 డిసెంబర్ 2024 పేజీలు: 12 వెల: 1.00

## ఎల్ఐసీ 'బీమా సఖి' యోజన!

న్యూఢిల్లీ, డిసెంబరు 9: మహిళలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 70 ఏళ్ల వయసు గల మహిళలను ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ అయిన ఎల్ఐసీ ఏజెంట్లుగా నియమించనుంది. ఈ మేరకు మహిళల సాధికారత కోసం కొత్త పథకాన్ని ప్రారంభించింది. 2 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చే 'బీమా సఖి యోజన'ను ప్రధాని మోదీ సోమవారం హరియాణాలోని పానిపట్‌లో ప్రారంభించారు. మహిళలకు ఎదురయ్యే అన్ని ఇబ్బందులను తొలగించి, వారు సాధికారులయ్యేలా చేస్తున్నామని ప్రధాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో మన ఆడబిడ్డలు ముందుకెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బీమా సఖి యోజనలో చేరేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. సోమవారం నుంచే ఎల్ఐసీ అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫామ్‌లు అందుబాటులో ఉంటాయి.

ఈ పథకం తొలి దశలో భాగంగా 35 వేల మందిని బీమా సఖులుగా నియమించనున్నారు. అనంతరం దశలవారీగా దేశవ్యాప్తంగా నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైన మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఆర్థిక వ్యవహారాలపై చైతన్యం, బీమాపై అవగాహన కల్పించే ఈ మహిళా ఏజెంట్లకు మూడేళ్ల పాటు స్టైపెండ్ కూడా అందజేయనున్నారు. వీరికి తొలి




ఏడాదిలో నెలకు రూ.7 వేల చొప్పున, రెండో ఏడాది నెలకు రూ.6 వేలు, మూడో ఏడాది నెలకు రూ.5 వేల చొప్పున స్టైపెండ్ ఇస్తారు. ఈ పథకం కింద మూడేళ్లలో 2 లక్షల మంది మహిళలను బీమా సఖులను నియమించనున్నారు. శిక్షణ అనంతరం ఎల్ఐసీ ఏజెంట్లుగా పనిచేసే వీరికి స్టైపెండ్‌తో పాటు కమీషన్ కూడా అందజేస్తారు. పట్టభద్రులైన బీమా సఖులను ఎల్ఐసీలో డెవల్‌పమెంట్ ఆఫీసర్లుగా నియమించే అవకాశం కూడా ఉంటుంది.

## ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: ఎన్ని ఇబ్బందులొచ్చినా 'ప్రజావాణి' కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారం అవుతున్నాయి. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ప్రజావాణి నిర్వహిస్తున్నాం. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజల అవసరాలు తీర్చాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. మీ కోసమే మేం ఉన్నామనే భావన అధికారులు.. ప్రజలకు కల్పించాలి. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.



## ఆ దాడిని ఖండిస్తున్నా.. పోలీసులకు కేటీఆర్ వార్నింగ్

హైదరాబాద్: కరోనా లాంటి మహమ్మారి పరిస్థితిల్లోనూ ఆశా వర్కర్లు ధైర్యంగా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నిన్న పోలీసుల దాడిలో గాయపడిన ఆశా వర్కర్లును ఉస్మానియా ఆస్పత్రిలో ఇవాళ(మంగళవారం) కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... తమ ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచాలని ఆశా వర్కర్లు అడిగారని అన్నారు. ఎన్నికల.సమయంలో ఇచ్చిన హామీ



నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

నిన్న నిరసన చేస్తే ఆశా వర్కర్లపై దాడి చేశారని అన్నారు. మగ పోలీసులు మహిళలను కొట్టారని తెలిపారు. ఏసీపీ ఇగో దెబ్బతిందో ఏంటో తెలియదన్నారు. హోంశాఖ కూడా సీఎం రేవంత్‌రెడ్డి చేతిలోనే ఉందని అన్నారు. లా అండ్ ఆర్డర్ ఉందా ఈ రాష్ట్రంలో సిగ్గుందా ఈ ప్రభుత్వానికి అని విమర్శించారు. నిన్న జరిగింది దుశ్శాసన పర్వమని మండిపడ్డారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ పోలీసుల చర్యను వదిలిపెట్టమని హెచ్చరించారు. మహిళా కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అవసరమైతే జాతీయ మానవహక్కుల కమిషన్‌ను కలుస్తామన్నారు. వారికీ ఇవ్వాల్సిన గౌరవ వేతనం ఇవ్వాలని చెప్పారు. ఈ విషయంపై అసెంబ్లీలో కొట్లడుతామన్నారు. ఇక్కడ వైద్యం అందకపోతే తాము మీకు అండగా ఉండి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సచేయిస్తామని హామీ ఇచ్చారు.

ఆశావర్కర్లపై దాడి...

కాగా.. కోఠిలోని డీఎంఈ కార్యాలయం వద్ద ఆశావర్కర్లపై పోలీసులు అసభ్యకరంగా ప్రవర్తించారంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (%చీనా=జ%)కి ఫిర్యాదు అందింది. సుల్తాన్ బజార్ ఏసీపీ కె.శంకర్, సీఐ శ్రీనివాస్ చారిలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ప్రముఖ న్యాయవాది ఇమ్మినేని రామారావు ఫిర్యాదు చేశారు. జీతాలు పెంచాలంటూ నిరసన చేస్తున్న ఆశా కార్యకర్తలపై పోలీసులు పరిధి దాటి వ్యవహరించారంటూ ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళలపై అసభ్యకరంగా భౌతిక దాడి చేసి దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్‌సీ దృష్టికి తీసుకెళ్లారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది రామారావు విజ్ఞప్తి చేశారు.

ఆందోళనలో తీవ్ర ఉద్రిక్తత..

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ జీతం ఇవ్వాలని ఆశా కార్యకర్తలు ఇవాళ (సోమవారం) హైదరాబాద్ కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ నిరసన కాస్త తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు ఆశా కార్యకర్తలు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. ఆందోళనకారులను నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం పెద్దఎత్తున తోపులాట జరిగింది. దీంతో ఇద్దరు కార్యకర్తలు సొమ్మసిల్లి పడిపోయారు. వారిని హుటాహుటిన ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, సీఐ శ్రీనివాసాచారి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ ఆశా వర్కర్ల ఆరోపించారు.

## ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం విచారకరం - రిజిజు



దిల్లీ: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం చాలా విచారకరమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజ్యసభ ఛైర్మన్‌ను చూసి ప్రభుత్వం గర్విస్తోందని, ఆయన నిష్పాక్షికంగా వ్యవహరిస్తారని కొనియాడారు. విలేకరులతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ..ఎగువసభలో ఎన్డీయేకు మెజార్టీ ఉందన్నారు.

రాజ్యసభ ఛైర్మన్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి జగదీప్ ధన్‌ఖడ్ (%జీఖస్త్రనవవజూ ఐష్ణుఅన్ఖుతీ%)పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి తృణమూల్ కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీతో సహా పలువురు ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు కనీసం 50 మంది ఎంపీల మద్దతు అవసరం. అయితే, 60మంది ఎంపీలు ఈ తీర్మానానికి మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ పేర్కొంది.

## రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు

న్యూఢిల్లీ: పార్లమెంటులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ )పై విపక్ష 'ఇండియా' కూటమి అవిశ్వాస తీర్మానానికి సోమవారంనాడు నోటీసు ఇచ్చింది. ఈ తీర్మానంపై 71 మంది ఎంపీలు సంతకాలు చేసినట్టు తెలిసింది. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సహా ఇండియా కూటమి పార్టీలు దీనిపై సంతకాలు చేశాయి. ఈ రెండు పార్టీలు అదానీ అంశంపై కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్నాయి. పార్లమెంటు ఆవరణలో నిర్వహించిన నిరసనల్లోనూ పాల్గొనలేదు. కాగా, ఈ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానానికి ఆమోదం లభించడం సాంకేతికంగా సాధ్యం కాదని, 14 రోజుల నోటీస్ పీరియడ్ ఉండాలని, శీతాకాల సమావేశాలు





ముగియడానికి ఇప్పుడు కేవలం 8 రోజులే ఉన్నాయని చెబుతున్నారు.

సభను సజావుగా సాగనీయకుండా అడ్డుకుంటున్నారంటూ జగ్‌దీప్ ధన్‌ఖడ్ విపక్ష కూటమి నేతలను తరచు సభాసమావేశాల్లో మందలిస్తున్నారు. అయితే, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ విపక్షాల పట్ల ధన్‌ఖడ్ వివక్ష చూపుతున్నారని, తమకు మాట్లేడేందుకు సమయం ఇవ్వడం లేదని, అడుగడుగునా తమను మాట్లాడనీయకుండా అడ్డుకుంటున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి 50 మంది ఎంపీల మద్దతు అవసరం కాగా, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేసినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు.

మరోవైపు, పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీపై వచ్చిన ఆరోపణలపై జేపీసీ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్ష నేతలు మంగళవారంనాడు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అదానీ, ప్రధాని నరేంద్ర మోదీ క్యారీక్యాచర్లు ఉన్న వినూత్నమైన బ్యాగులు ధరించి పార్లమెంటు వెలుపల వీరు నిరసనకు దిగారు. సోమవారం సైతం ప్రధాని మోదీ, అదానీల ముఖం మాస్కులను కొందరు ధరించి పార్లమెంటు ముఖద్వారం వెలుపల నిరసన జరిపారు. వీరితో రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ నిర్వహించారు.

## మాతో పెట్టుకుంటే దబిడి దిబిడే.. వాళ్లకు కవిత మాస్ వార్నింగ్

హైదరాబాద్: ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టుకున్నారని మండిపడ్డారు. హస్తం గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి ప్రజలకు వద్దని అన్నారు. బీద తెలంగాణ తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. తెలంగాణ ఆడబిడ్డలు ధనవంతులు కావద్దా అని ప్రశ్నించారు. ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని చెప్పారు. ఉద్యమ కారులతో పెట్టుకోవద్దని కవిత అన్నారు.



"ఉద్యమ కాలంలో టీజీ అని ఉంది కాబట్టి రాష్ట్రానికి టీజీ అని పేరు పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమ కాలం నుంచి ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు మార్చారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ కలిసి ఉద్యమకాలం నాటి విగ్రహాన్ని పెట్టుకున్నారు. రేవంత్‌రెడ్డి పెట్టిన విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉంది. జొన్నలు, మక్కలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పండవా. తెలంగాణలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. బతుకమ్మకు కాంగ్రెస్ హస్తం గుర్తు పెట్టి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు నజరానా ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళలకు విగ్రహాలు పెట్టి పురుషులకు వరాలు ఇస్తున్నారు. బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం ఇతర తెలంగాణ మహిళా మణులకు గుర్తింపు ఏది. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి తెలంగాణ జాతరలు, ఆడబిడ్డల పేర్లు తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ఉద్యమకాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారు. ప్రభుత్వం ప్రజలను భయపెట్టడం సరికాదు" అని కవిత పేర్కొన్నారు.

ఆశా వర్కర్లపై జరిగిన దాడిని ఎమ్మెల్సీ కవిత ఖండించారు. "నిన్న ఆశా వర్కర్ల మీదా రేవంత్ ప్రభుత్వం దాష్టికం చేసింది. 100 రోజుల్లో ఆశా వర్కర్లకు గౌరవ వేతనం రూ.18 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఏడాది అవుతున్న ఆశా వర్కర్లకు గౌరవ వేతనం పెంచలేదు. మా హయాంలో ఆశా వర్కర్లను కేసీఆర్ ఇంటికీ పిలిపించి భోజనం పెట్టీ వారికి గౌరవ వేతనం ఇచ్చి గౌరవించుకున్నాం. నిన్న ఆశా వర్కర్లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

భారత శక్తి
VOICE OF INDIAN

# సిరియాకు సాంత్వన లభిస్తుందా?

%ప్రాక్, పశ్చిమ సంస్కృతుల సంగమ స్థలిగా, వాణిజ్య కూడలిగా, చేతివృత్తులకు కాణాచిగా అయిదు వేల సంవత్సరాల ఘన చరిత్ర సిరియా సొంతం. కానీ, వర్తమానంలో అదో శిథిల రాజ్యం... నిలువెల్లా నెత్తుటి గాయాలూ తడి ఆరని కళ్లతో శాంతికోసం అల్లాడుతున్న అసహాయుల దేశం! సిరియా సామాజిక, ఆర్థిక, రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసిన అంతర్యుద్ధంలో అయిదు లక్షల మందికి పైగా మరణించారు. కోటీ ఇరవై లక్షలకు పైగా సిరియన్లు ఇళ్లూ వాకిళ్లతో పాటూ పచ్చటి జీవితాలనూ కోల్పోయారు. వారిలో దాదాపు ఆరు లక్షల మంది విదేశాల్లో శరణార్థులుగా బతుకులీడుస్తుంటే- స్వదేశంలో మిగిలినవారు కటిక పేదరికంలో అలమటిస్తున్నారు. ఈ మానవ మహా సంక్షోభానికి మూలమైన అసద్ కుటుంబ కర్కశ పాలనకు నూకలు చెల్లిపోయాయి. అదను చూసుకుని విజృంభించిన తిరుగుబాటు దళాలు- రాజధాని డమాస్కస్‌ను చేజిక్కించుకున్నాయి. తండ్రి నిరంకుశాధికారానికి వారసుడిగా బషర్ అల్ అసద్ సిరియా సింహాసనాన్ని అధిష్ఠించారు. 24ఏళ్లుగా తన ఉక్కుపిడికిలిలో జనాన్ని బంధించిన ఆయన- దేశం దాటిపోయారు. ఆ నియంత పతనంతోనైనా సిరియాకు సాంత్వన లభిస్తుందా అంటే- ఉగ్రవాద పడగనీడలో అదీ ప్రశ్నార్థకమే!

అగ్రరాజ్యాల ఆధిపత్య క్రీడలో అఫ్ఘానిస్థాన్ కకావికలమైంది. సిరియాదీ అదే వ్యథ! ఏడున్నర దశాబ్దాల క్రితం ఫ్రాన్స్ నుంచి స్వాతంత్ర్యం పొందిన సిరియా రాజకీయ అస్థిరతకు, తిరుగుబాట్లకు పేరుమోసింది. అలాంటి ఒక సైనిక తిరుగుబాటు ద్వారా 1970లో అధికారాన్ని కైవసం చేసుకున్న హఫీజ్ అల్ అసద్- అసమ్మతిని అణచివేస్తూ, ఎదురులేని నియంతగా అవతరించారు. ఆయన మరణానంతరం పదవిలోకి వచ్చిన బషర్- క్రూరత్వంలో తండ్రినే మించిపోయారు. 2011లో 'అరబ్ వసంత' కాలంలో ప్రజాస్వామ్యం కోసం సిరియన్లు గళమెత్తారు. నేరాభియోగాలు లేకుండానే ప్రజలను నిర్బంధించేందుకు వీలుకల్పిస్తున్న ఆత్యయిక చట్టాలను రద్దు చేయాలని, రాజకీయ పక్షాలకు చట్టబద్ధత కల్పించాలని, అధికారగణాల్లోని అవినీతిపరులను తొలగించాలని పట్టుబట్టారు. శాంతియుత ఉద్యమకారులపై దమనకాండకు పాల్పడిన బషర్- అంతర్యుద్ధానికి ఆవాహన పలికారు. ఆపై రసాయన దాడులతో సొంత జనాన్నే బలిగొన్నారు. రష్యా, ఇరాన్ ఆయన కొమ్ముకాయగా- అమెరికా మిత్రపక్షాలు సిరియా విపక్ష సైన్యాలకు దన్నుగా నిలిచాయి. అలా ప్రపంచ పెత్తందారీ శక్తుల రాజకీయ చదరంగంలో సిరియా జనజీవనం ఛిద్రమైంది!

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ దూకుడుతో ఇరాన్ ఇప్పుడు సంకట స్థితిని ఎదుర్కొంటోంది. ఉక్రెయిన్‌పై యుద్ధంలో నిండా మునిగిపోయిన రష్యాకు ఇంటిని చక్కబెట్టుకోవడమే సరిపోతోంది. ఈ తరుణంలో అసద్ అధికారాన్ని నిలబెట్టడం ఆ రెండు దేశాలకు ప్రాధాన్యాంశం కాలేదు. కరడుగట్టిన ముష్కరమూకలతో అనుబంధం కలిగిన తిరుగుబాటుదారుల చేతుల్లోకి సిరియా జారిపోయిన దరిమిలా భావి పరిణామాలు పశ్చిమాసియాకే పరిమితం కాబోవు. ఇండియాపైనా అవి ప్రభావం చూపవచ్చు. అశోకుడి కాలం నుంచే సిరియాతో సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలను నెరపుతున్న భారతావని- 1950ల నుంచి ఆ దేశంతో దౌత్య బంధాన్ని బలోపేతం చేసుకుంది. ఇజ్రాయెల్ ఆక్రమిత గోలన్‌హైట్స్‌పై సిరియా హక్కును ఇండియా సమర్థిస్తోంది. ఆ దేశానికి 24కోట్ల డాలర్ల రుణాన్ని అందించడంతో పాటు అక్కడి ఇంధన, ఇతర రంగాల్లోను ఇండియా పెట్టుబడులు పెట్టింది. పశ్చిమాసియాలో భారత వ్యూహాత్మక ప్రయోజనాల సాధనకు సిరియా ఎప్పటినుంచో దోహదకారిగా ఉంది. అక్కడి సంక్షుభిత వాతావరణం మూలంగా ఇండియాకు కొత్త సవాళ్లు ఎదురుకావచ్చు!

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

## అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు........

గోదావరిఖని :డిసెంబర్ 10 సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న



ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమినీచినీదని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-12-2024 నుండి 01-01-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి న్ స్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-12-2024 నుండి 01-01-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) ఃబొ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# ప్రజా వీరుడు పండుగ సాయన్న కు ఖనిలో ఘనంగా నివాళి



రామగుండం డిసెంబర్ 10 బహుజన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న జీవిత చరిత్రను ప్రచురించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డాక్టర్ శంకర్ ముదిరాజ్...ప్రజా వీరుడు తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముదిరాజ్ లు, బిసి కులాల ఐక్యవేదిక నాయకులు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ, 18వ శతాబ్దంలో ప్రజల పక్షాన పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నాటి తెలంగాణ దొరలకు వ్యతిరేకంగా, పేద బడుగు బలహీన వర్గాలు కష్టించి దాచుకున్న సొమ్ము, ధాన్యం ఎత్తుకెళ్లిన రజాకారులను ఎదిరించి ప్రజల సొమ్మును గుంజుకొచ్చి తిరిగి ప్రజలకు పంచిన ప్రజా వీరుడుగా నిలిచాడని పండుగ సాయన్న ముదిరాజ్ ముద్దుబిడ్డ బహుజన బంధు, తెలంగాణ రాబిన్ హుడ్ గా చరిత్రలోకి ఎక్కాడని అంత గొప్ప వీరుని చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పండుగ సాయన్న ఆశయ సాధనలో ముదిరాజులు బిసి బడుగు బలహీన వర్గాలు ఐక్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిల్లి శివయ్య ముదిరాజ్, పిడుగు కృష్ణ ముదిరాజ్, కోమల్ల మహేష్ ముదిరాజ్, తూడి రాజయ్య, బొజ్జ రాజనర్సు, కేశవ వేణి బిక్షపతి, బోయిని కుమార్, రంజిత్, స్వామి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గంగాధరలో సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని



అన్నారు.గ్రామస్థాయి నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు.

2032 లో జరిగే ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు చేయడానికి సీఎం కప్ ఉపయోగపడుతోందని తెలిపారు.రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. విడతల వారీగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలను భాగంగా చేసుకోవాలని కోరారు.

విద్యార్థులు సీఎం కప్పును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య ,సత్తు కనుకయ్య, పడాల రాజన్న,బుర్గు గంగన్న,జాగిరపు శ్రీనివాసరెడ్డి ,రోమాల రమేష్ ,గునుకొండ బాబు ,గుజ్జుల బాపురెడ్డి ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులంతా గెలిచి తీరాలి

బద్వేలు, డిసెంబర్ 10

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగురోజుల్లో డిసెంబర్14వ తేదీన జరగబోతున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులంతా గెలిచి తీరాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. దాదాపు 10 సంవత్సరాల విరామం తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో అన్నిచోట్ల గెలవడం ద్వారా ప్రభుత్వం బలం చాటాలని ఆయన సూచించారు. బద్వేల్ పట్టణంలోని మంచూరునివాసంలో ఎన్నికలకు సంబంధించి అట్లూరు మండలం, బద్వేల్ మండల నాయకులతో ఆయన సమావేశమై ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల్లో సభ్యులుగా ఎవరు పోటీ చేయాలి, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎవరిని ఎన్నుకోవాలనే విషయమై కార్యకర్తలు, నాయకులతో చర్చించారు. మరీముఖ్యంగా కూటమి శ్రేణుల భాగస్వామ్యం ఉండేలా సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అందరూ కలిసికట్టుగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు. ఎన్నికల్లో రైతుల సంక్షేమం కోసం పాటుపడే వారిని గెలిపించుకోవాలని ఆ దిశగా శ్రేణులంతా పార్టీ నిర్ణయం మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, ఆదేశాల మేరకు ముందుకు సాగాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్‌లోకి నాగబాబు..!

అమరావతి, డిసెంబర్ 10

ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబును ఏపీ కెబినెట్ లోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

జనసేనలో ప్రధాన కార్యదర్శిగా యాక్టివ్ గా ఉంటున్న నాగబాబుకు మంత్రి పదవి కేటాయించేందుకు కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుందని సీఎం చంద్రబాబు ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. దీంతోపాటు టీడీపీ నుంచి రాజ్యసభ సభ్యుల పేర్లను కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు.



అయితే నాగబాబుకు ఏ శాఖను కేటాయిస్తున్నారన్న విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ కోరికతో పాటు, జనసేనపార్టీకి నాగబాబు అందించిన సేవలకు గాను ఆయనను కేబినెట్ లోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గంలో జనసేన బలం మరింత పెరిగినట్లయివుతుంది.

ఏపీ అసెంబ్లీ రూల్స్ అనుసరిస్తూ మొత్తం 25 మంత్రి పదవులు ఉండాల్సి ఉంటే..ప్రస్తుతం మంత్రివర్గంలో 24 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన ఒక స్థానం జనసేనకు కేటాయించేశారు. ఈ నేపథ్యంలో జనసేన తరపున నాగబాబును మంత్రిగా ఖరారుచ చేస్తూ సీఎం ఉత్తర్వులు జారీ చేశారు.

అయితే ప్రస్తుతం జనసేన నుంచి పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్ , నాదెండ్ల మనోహర్ మాత్రమే కేబినెట్ లో ఉన్నారు. కూటమి పొత్తు ఒప్పందం ప్రకారం జనసేనకు నాలుగు మంత్రి పదవులు, బీజేపీకి 1 కేటాయించాల్సి ఉంది. దీనిలో భాగంగా ఈ ఖాళీని నాగబాబుతో భర్తీ చేయనున్నారు. రాజ్యసభ స్థానాల విషయానికొస్తే కూటమి ప్రభుత్వం బీద మస్తాన్, సానా సతీఫ్ పేర్లను ఖరారు చేసింది.

# జీపీ పోలింగ్ కేంద్రాలపై సమీక్ష

సిద్దిపేట డిసెంబర్ 10

గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల పై ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామిద్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.

మంగళవారం కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల లో సమావేశం నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల పై చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని 491 గ్రామ పంచాయతీలలోని వార్డులలో 4350 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తూ పోలింగ్ కేంద్రాల జాబితాను గ్రామ పంచాయతీలలో ప్రధర్శించడం జరిగిందని అన్నారు. జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు గానే ఈ నెల 12 వతేదీన గురువారం మండల కేంద్రాలలో ఎంపిడిఓ లు మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తారని ఓటర్ల సౌకర్యం కోసం గ్రామపంచాయతీ వార్డులలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేస్తే అవుసరమైన మార్పులు, చేర్పులు చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జెడ్పి సిఇఓ రమేష్, డిఎల్పిఓ మల్లికార్జున్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ ఇమాముద్దీన్, గియాశుద్దీన్, బిఆర్ఎస్ మోహన్ లాల్, బీజేపీ విభీషన్ రెడ్డి, బిఎస్పీ వెంకట్, తిరుపతి, రాజు, ఏఐఎంఐఎం ఎండి మునీర్, సిపిఐ రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ సతీష్ కుమార్, పున్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి: బెల్లంపల్లి ఏసీపి రవికుమార్

మంచిర్యాల, డిసెంబర్ 10,(భారత శక్తి):అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఊరు మందిమర్రి గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ సభ్యుడు బబ్బెర రవి ఇంటికి వెళ్లి ఆయన తల్లి లక్ష్మిని కలిశారు. ఆమె ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 24 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె కుమారుడిని లొంగిపోయేలా నచ్చజెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమెకు కొన్ని నిత్యావసర సరుకులు,25 కిలోల బియ్యం, దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధ్యం కాని సిద్ధాంతాలు, ఆశయాలతో అడవిలో ఉంటూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారే తప్ప,సాధించింది ఏమి లేదన్నారు. జన జీవన స్రవం తిలో కలిస్తే పునరావాసం కల్పిస్తామని, అనారోగ్యం తో ఉన్నవారికి మెరుగైన చికిత్సనందిస్తామని హామీ ఇచ్చారు. ఏలాంటి ఇబ్బందులున్నా చట్టపరిధిలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఎందరో ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు శోకం మిగిల్చారని పేర్కొన్నారు. వారు అక్కడ అడవిలో ఉండి ఇక్కడ కుటుంబ సభ్యుల పరిస్థితులను ఏమాత్రం అర్థం చేసుకోవడం లేదని, ఫలితంగా ఇక్కడి వాళ్ళ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ



కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్





మంచిర్యాల, డిసెంబర్ 10(భారత శక్తి):ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కండే శ్రీలత తాను పోలియో వలన పూర్తిగా నడవలేనని, డిగ్రీ పూర్తి చేశానని, తనకు ఎలక్ట్రిక్ వీల్ చైర్ ఇప్పించి, పూజా సామాగ్రి విక్రయించే షాప్ ఏర్పాటు కొరకు రుణ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో దాదాపు 50 కుటుంబాలు 45 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నామని, ఈ ఇండ్లకు సర్వే నిర్వహించి, పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

మందమర్రి పట్టణానికి చెందిన గరిగే సుమన్ మందమర్రి ఊర చెరువు సర్వే పనుల నిర్వహణలో జాప్యం జరుగుతోందని, సర్వే పనులు వేగవంతం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కొట్రంగి చిన్నన్న అలియాస్ శ్రీనివాస్ తనకు దాంపూర్ శివారులో ఉన్న భూమికి సంబంధించి ధరణి రికార్డులలో తప్పుగా నమోదైన తన పేరు మార్చుకొనుటకు అవకాశం కల్పించి, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామానికి చెందిన వంగ శ్రీనివాస్ గౌడ్ తాను గతంలో దివ్యాంగ పింఛన్ పొందానని, సదరం శిబిరంలో రెన్యువల్ కొరకు పరీక్షకు హాజరైనప్పటి నుండి పింఛన్ రావడం లేదని, ఈ విషయమై విచారించి, తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ మండలంలోని సింగరేణి ఇందారం ఓపెన్ కాస్ట్ ముంపుకు గురి అయిన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. కాసీపేట మండలానికి చెందిన ఎస్కె కరీం తనకు గ్రామ శివారులో గల భూమి సింగరేణి కేకే ఓసిపి లో తీసుకోవడం జరిగిందని, ఈ భూమిలో ఉన్న 60 మీటర్ల పైప్ లైన్, కెనాలు పరిహారం చెల్లించలేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రోటిగూడెం గ్రామానికి చెందిన నీరటి సత్తయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఈభూమిని ఆన్లైన్లో నమోదు చేసి, నూతన ధరణి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన మామిడి పోచమ్మ తాను నిరుపేద వృద్ధురాలను అని, అద్దె ఇంటిలో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన జుమ్మిడి లక్ష్మి తనకు ఇందారం శివారులో ఉన్న భూమి జాతీయ రహదారి నిర్మాణంలో పోయిందని, సర్వే సమయంలో తన భూమిలో బావి, బోరు, పైప్ లైన్లు, టేకు చెట్లు ఉన్నాయని, ఇవి నమోదు చేయలేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తి కి చెందిన మహమ్మద్ మహబూబ్ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని రవీంద్ర నగర్, బూదకలాన్ శివారులో విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని, ఇట్టి భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన కంబగౌని రాజబాబు తనకు గల భూమికి సంబంధించి జారీ చేయబడిన పట్టా పాస్ పుస్తకంలో తన తండ్రి పేరు తప్పుగా నమోదు అయిందని, సవరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాషా, సాహిత్య సంపద పరిరక్షణ బాధ్యత అందరిదీ..!

## సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





కడప, డిసెంబర్ 10(భారత శక్తి ) : భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. కడప సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో.. జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గారి విగ్రహాన్ని పరిశీలించిన అనంతరం.. సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా.. గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయం : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 10 : ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయమనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపద సమయంలో మరొకరికి రక్తం అవసరమని, అలాంటి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు.

ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా కోశాధికారి కార్యాలయం సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఏం.రాజన్న, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీ.ఎన్.జి.ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్.టీ.ఒ. సాయిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ దేవేందర్, డాక్టర్ పి.వి.నరసింహం, ట్రెజరీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం.గోదాంను పరిశీలించిన : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, డిసెంబర్ 10: ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం.గోదాంను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)డిసెంబర్10 చాలా కాలంగా కోర్టులో పెండిరగ్‌లో వున్న కేసు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ ప్రచార పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అవిష్కరించారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని. మరిన్ని వివరాలను కొసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ.ఎస్.పి మనాన్ భట్, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, శ్రీనివాస్, కరుణాకార్ పాల్గోన్ననారు.

# ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తుల వెల్లువ: భైంసా మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ హైమద్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10: ఇందిరమ్మ ఇళ్లకు బైంసా పట్టణ వ్యాప్తంగా దాదాపు పన్నెండు వేల ఏడువందలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ హైమద్ అన్నారు. పారదర్శకంగా లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. మంగళవారం బైంసా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అర్హులను గుర్తించేందుకు పూర్వం ప్రభుత్వం ద్వారా ఇండ్లు లబ్ధి పొందారా..? లేదా..? సొంత, అద్దెకు ఉండే ప్రజల ఇంటి రకం, ఇంటికి సంబంధించిన ఫొటోస్, దరఖాస్తుదారులు దారిద్రరేఖకు దిగువన ఉన్నారా.. లేదా ఒక వేళ కాళీ ప్లాట్స్ ఉంటే ఎవరి పేరు మీద ఉన్నాయి వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.



# అపోహలు , అసత్య ప్రచారాలను నమ్మవద్దు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10: కొన్ని సంఘ విద్రోహ శక్తులు ప్రజల్లో అశాంతి నెలకొల్పటం కోసం, అసత్య ప్రచారాలను పత్రికల్లో కానీ, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు.నిర్మల్ జిల్లా దిలావర్పూర్ గత రెండు రోజుల నుంచి సామాజిక ఇతరత్రా మాధ్యమాలలో ప్రచారమవుతున్నట్లు దిలావర్పూర్, గుండంపల్లి గ్రామాల రైతులపై కొత్తగా ఎలాంటి కేసులు పెట్టలేదు. ఆందోళనల నేపథ్యంలో చట్ట ప్రకారం అప్పుడు నమోదైన కేసులే ఉన్నాయి. వాటికి సంబంధించి అప్పుడే నోటీసులు ఇవ్వటం జరిగింది. తాజాగా ఆయా గ్రామస్తులపై ఎలాంటి కేసులను నమోదు చేయలేదు. అప్పుడు కూడా ఎవరి మీద 307 వంటి తీవ్రమైన సెక్షన్ల కేసులు పెట్టలేదు. కానీ ఈమధ్య కొంతమంది పనిగట్టుకొని ఈ విషయంలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు.



ఆయా గ్రామస్తులు రైతులను భయాందోళనలకు గురి చేసేలా పుకార్లు సృష్టిస్తున్నారు. రైతులు, యువకులు, మహిళలు ఎవరు కూడా ఇట్టి అసత్య ప్రచారాలను నమ్మవద్దు, అధైర్య పడొద్దు అని ఎస్పి డా.జి.జానకి షర్మిల ఓ ప్రకటనలో తెలిపారు.

భారత శక్తి

బుధవారం, 11 డిసెంబర్ 2024

# కుబీర్ ఉర్దూ మీడియం పాఠశాలలో మంగాయి సందీప్ రావు ట్రస్ట్ ద్వారా విరాళం.







భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 10: నిర్మల్ జిల్లా కుబీర్ లోని మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగాయి సందీప్ రావు ట్రస్ట్ ద్వారా మినరల్ వాటర్ పరికరం తో పాటు పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మంగాయి సందీప్ రావును పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగాయి సందీప్ రావు ట్రస్ట్ ద్వారా పాఠశాలలో మినరల్ వాటర్ పరికారాన్ని అందించి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేశామని తెలిపారు.

విద్యార్థులు అందరు ఆరోగ్యం ఉండాలని సూచించారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లి తండ్రుల, ఉపాధ్యాయులు పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు జమీల్ అహ్మద్, ట్రస్ట్ సభ్యులు జావిద్ ఖాన్, ఆహద్ సాహిల్, విలాస్,సతీష్,దిగాంబర్, ఆనంద్ తో పాటు గ్రామస్తులు అబ్దుల్ వాహేద్, ఏఖ్బాలోద్దీన్, మజర్, ఉపాధ్యాయులు, పోషకులు విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

# 2కే రన్ పోస్టర్ ని ఆవిష్కరించిన బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



హైదరాబాద్ (భారత శక్తి) డిసెంబర్ 10:తెలంగాణా విద్య సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21 న నెక్లెస్ రోడ్డు నందు నిర్వహించనున్న 2కే రన్ పోస్టర్ ని బీసీ సంక్షేమ మరియు రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఆవిష్కరణ చేయటం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మాదకద్రవ్యాల మత్తులో యువత పెడ దోవ పట్టటం, సమాజానికి హానికరం ఇలాంటి విషయలా పట్ల తెలంగాణా ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని తెలంగాణ విద్యా సమితి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తారక్ గౌడ్, కేతురి వెంకట్ ,న్యూ స్టార్ వెంకట్, జడ్డు సంతోష్ నాయుడు, శ్యామ్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఈ పాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేయాలి:జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), డిసెంబర్ 10:జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా, మండల ప్రజా పరిషత్, మున్సిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్, ప్రభుత్వ సహాయ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరు నిమిత్తం ఈ పాస్ వెబ్సైట్ %http://telanganaepass.cgg.gov.in% నందు దరఖాస్తు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఐదవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న వారికి లిన్యూ స్కీం క్రిందలి బాలురకు సంవత్సరానికి వెయ్యి, బాలికలకు సంవత్సరానికి పదిహేను వందల రూపాయలు, లిరాజీవ్ విద్య దీవెన క్రిందలి 9, 10వ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సంవత్సరానికి మూడు వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు మీ సేవ నుండి పొందిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు స్కూల్ బోనఫైడ్, బ్యాంక్ అకౌంట్ పత్రాలు ఆన్ లైన్ దరఖాస్తుకు జత చేసి సంబంధిత పాఠశాల ద్వారా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాలకు ఖమ్మం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9848674535, మధిర, సత్తుపల్లి డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెల్ నెంబర్ 9440581134, 9951232149, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సెల్ నెంబర్ 6302309725 నందు సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విజయపథంలో దూసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం

## -రాష్ట్రానికి రెండు కళ్ళుగా రేవంత్.. భట్టి విక్రమార్కలు

## -నాడు వైఎస్.. డీఎస్ నేడు రేవంత్.. భట్టి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), డిసెంబర్ 10:ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం విజయ పథాన దూసుకెళ్తోంది. రేవంత్, భట్టి రాష్ట్రానికి రెండు కళ్ళుగా వ్యవహరిస్తూ.. పాలనపై తిరుగులేని ఆదిపత్యాన్ని కొనసాగించడం చూస్తుంటే దివంగత నేత, నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. నాటి పిసిసి అధ్యక్షుడు దివంగత నేత, డీఎస్ ల జోడీ కళ్ళ ముందు కనిపిస్తోంది. రాష్ట్ర సంపదలోని ప్రతి పైసా పేదవాని ఇంటికి చేరాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. తెగువతో నాటి యూపీఏ చైర్ పర్సన్



సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటనను నాటి హెూంమంత్రి చిదంబరంతో చేయించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది ఏళ్లు అధికారానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. తెలంగాణ సెంటిమెంట్, మన నీళు ్ల, నిధులు, నియామకాలు మనకే అన్న కెసిఆర్ మాయ మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ కు అధికారాన్ని కట్టబెట్టారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేకపోగా.. ఆత్మ అభిమానం కోల్పోవాల్సి వచ్చింది, గడీల పాలన మిగిలింది. ఆ నలుగురు కుటుంబ సభ్యులే పదవులు పొందారు.. రాష్ట్రంలోని బడాబాబులకు మన సంపదను దోచిపెట్టి కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లకు ఎగబాకింది. తెలంగాణ ప్రజలు భావ స్వేచ్ఛను కోల్పోయారు. ఈ తరుణంలో ఓవైపు పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి భారీ సభలు నిర్వహించుకుంటూ ముందుకు పోతుండగా, మరోవైపు సీఎల్పీ నేతగా కీలక బాధ్యతలో ఉన్న భట్టి విక్రమార్క సుదీర్ఘ పాదయాత్ర చేపట్టారు. మండుటెండలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సబ్బండ వర్గాలను కలిసి వారితో మమేకమై.. మీకు మేము ఉన్నాం.. రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని భరోసా కల్పించారు. ఈ అద్భుత జోడి మాటలు విశ్వసించిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అప్పగించారు. ప్రభుత్వంలోనూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రామలక్ష్మణులు, కృష్ణార్జునల మాదిరిగా సమిష్టి నిర్ణయాలు తీసుకుంటూ కొత్త చరిత్రకు తెరలేపుతున్నారు.బాధ్యతలు చేపట్టిన మొదటి గంటలోనే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచుకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. మీకు మేమున్నాం అంటూ మొదటి సంతకంలోనే పేదల గుండెల్లో భరోసానింపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. ఆ తర్వాత ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ముందుకు పోతున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించి లక్షలాది గుండెలను తాకారు. కెసిఆర్ హయాంలో సంక్షేమ పథకాలకు పేదలు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే ఏ పార్టీ, కులం, మతం, ప్రాంతం చూడకుండా పేదవాడు అయితే చాలు అంటూ సంక్షేమ పథకాలు వరుస పెట్టి వదులుతుండడంతో బాగా పని చేస్తున్నారని ప్రజా ప్రభుత్వంపై సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మిగులు బడ్జెట్తో కెసిఆర్ కు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పుతో ఆయన కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వాన్ని అప్పగించారు. ఆయన చేసిన అప్పులకే అసలు, వడ్డీ కలిపి ప్రతి సంవత్సరం 64,516 వేల కోట్లు బకాయిల రూపంలో బ్యాంకులకు చెల్లించాల్సి వస్తోంది. సంక్షేమ పథకాలకు 61,194 వేల కోట్లు సమకూర్చాల్సిన పరిస్థితి. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పటికీ ... ఇప్పట్లో ఎన్నికలు లేనప్పటికీ ఇచ్చిన మాట మేరకు అటు సీఎం, ఇటు ఉపముఖ్యమంత్రి రైతులకు రెండు లక్షల రుణమాఫీ కింద రోజుల వ్యవధిలోనే 21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 22,500 కోట్లతో రాష్ట్రంలోని 4.50 లక్షల మంది నిరుపేదలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని నిర్ణయించారు. చిన్న వర్షానికి హైదరాబాద్ రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. చెరువులు, నాళాలు కబ్జాకు గురి కావడంతో వాటిని ప్రక్షాళన చేసేందుకు మూసి పునర్జీవం ప్రాజెక్టును ప్రభుత్వం భుజాన వేసుకుంది. మురుగు కంపు కొడుతున్న మూసిని ప్రక్షాళన చేసి మంచినీటిని పారించి, పర్యాటకంగా తీర్చిదిద్ది నగరవాసులకు ఆహ్లాదాన్ని తీసుకొచ్చేందుకు హైడ్రాను ఏర్పాటుచేసి ముందుకు పోతున్న ప్రభుత్వానికి జనం జేజేలు పలుకుతున్నారు. నదీ గర్భంలో నిర్మించిన వారిని తరలిస్తాం, వారికి అన్ని రకాల పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం మరోసారి ఇవ్వడంతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

మహిళలను మహాలక్ష్మిలు గా చూసుకుంటామని చెప్పడమే కాదు ఆచరణలో చూపిస్తూ ఉండడంతో ప్రతి ఇంట ఇందిరమ్మ ప్రభుత్వం గురించి చర్చ జరుగుతుంది. ఓవైపు విపక్షాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ మరోవైపు ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క జోడి కి జనం జేజేలు పలుకుతున్నారు. మంత్రులు ఎవరి స్థాయిలో వారు స్వతంత్రంగా రోజుకు 16 గంటలు పని చేసన్తా ప్రజాభిమానాన్ని చూరగొంటున్నారు. ఏడాదిలో ఏరోజు చూసినా రాష్ట్రం నలుమూలల మంత్రుల పర్యటనలు మనకు కనిపిస్తున్నాయి.పదేళ్ల తర్వాత వచ్చిన పేదల ప్రభుత్వం పది కాలాలపాటు మనుగడ సాధించాలంటే ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. మీ గ్రామంలో మీరే మంత్రి, ఎమ్మెల్యే, కదా నాయకుడిగా భావించి మూడు రంగుల జెండాను ముందుకు తీసుకువెళ్లాలి.అధికారంలో లేని పదేళ్లలో మనం పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ చేతికి అంది వచ్చిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులకు చర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తిరుగులేని ఆదిపత్యాన్ని కనబరచాలి. మొదటి ఏడాదిలోనే ఎవరి ఊహకందని పథకాలు ప్రతిగడపకు చేర్చాం. అవినీతి, అక్రమం అనే మాట తలెత్తకుండా ప్రభుత్వం ముందుకు పోతుంది. ప్రజా ప్రభుత్వం పనితీరుతో ప్రతిపక్షాల ఆర్తనాదాలు ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు. వారి ఆశలు ఆవిరి అయిపోతున్నాయి. వారు నమ్ముకున్న వాట్సాప్ యూనివర్సిటీ ఇందిరమ్మ ప్రభుత్వం పనితీరు ముందు బెంబేలెత్తిపోతుంది. భారీ పథకాలన్నీ మొదటి ఏడాదిలోనే అమలు చేశారు.. రాబోయే రోజుల్లో కొంత ఆర్థిక వెసులుబాటు ఖాయం.. మిగిలిన నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందనంత ఎత్తుకు తీసుకెళ్తాం.. దేశంలోనే తెలంగాణను ముందు వరుసలో నిలబెడతామని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి ఇస్తున్న భరోసా రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు కొండంత ధైర్యాన్ని ఇస్తుండగా.. విపక్షాల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవశు భాకాంక్షలు.

# లైంగిక దాడి ఘటన పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## -వీరా నారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్లి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), డిసెంబర్ 10: మండల కేంద్రమైన రఘునాథపాలెం లో గల ఓ గ్రామంలో ఒంటరి మహిళపై లైంగిక దాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జ్యోతి , లీగల్ అడ్వైజర్ షేక్ .నజీమా లు డిమాండ్ చేశారు . మంగళవారం సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుని వెంటనే అరెస్టు చేసి, అట్రాసిటీ నమోదు చేయాలని కోరారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. బాధిత మహిళకు ప్రభుత్వ మే పూర్తిగా ఆదుకోవాలని , కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ సమితి ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సమితి నాయకులు చందు, విజయలక్ష్మి, ఝాన్సీ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# షాది ముబారక్ చెక్కును అందజేసిన వార్డు ఇంచార్జ్ అనీఫ్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) డిసెంబర్ 10:హుజూర్ నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీకి చెందిన షేక్ అశ్రఫ్ కి సోమవారం మొదటి వార్డు ఇంచార్జ్ అనీఫ్ షాదీ ముబారక్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరకాలం అయిందని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మొదలుకుని 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ మరియు ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతు భీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) డిసెంబర్ 10:సర్వజన హక్కుల రక్షణతోనే ఆత్మగౌరవం లభిస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది ఇస్లావత్ బాలాజీ నాయక్ లు అన్నారు. డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ లో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధారా మనోహర్ అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమగాని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం కానీ అవి అనేక సందర్భాలలో ఉల్లంఘనలకు గురవుతున్నాయని కులం ఆధారంగా మనుషులపై వివక్షత చూపడం భారతదేశంలో అనేక దశాబ్దాలుగా కొనసాగిందన్నారు. బాలికలు, స్త్రీలు మరియు వృద్ధులపై హింస పెరుగుతుందని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల జైల్లో కూడా షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన వారిని మరుగుదొడ్లు శుభ్రం చేయించడం మరియు నీటి ట్యాంకులను కడిగించడం వంటి విషయాలను భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా తప్పు పట్టిందన్నారు. కాలం చెల్లిన చీకటి చట్టాలను, సెక్షన్లను రద్దు చేయాలని, భారత్ లో మానవ హక్కుల కమిషన్ ను మరింత బలోపేతం చేయాలనీ అంతేకాకుండా అన్ని విషయాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే మానవ హక్కులు రక్షించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం మండల అధ్యక్షుడు పందిరి యల్లారెడ్డి, సామాజిక కార్యకర్త లింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎలక్షన్స్ కు భారీగా పోటీ

కరీంనగర్, డిసెంబర్ 10 : ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని సీపీఎస్ యూనియన్ నిర్ణయించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డిని యూనియన్ నేతలు ఖరారు చేశారు. ఉమ్మడి కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ, టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో.. తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గం, 13 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. ఇటీవలే వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కొలిపాక వెంకటస్వామిని యూనియన్ ప్రకటించింది. ఈ కార్యవర్గ సమావేశంలోనూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యాయులకి గత 28 సంవత్సరాలుగా సేవలు అందించిన సీనియర్ టీచర్ తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డిని సీపీఎస్ యూనియన్ బలపరిచే అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దింపుతున్నట్లు కార్యవర్గ సమావేశం తీర్మానించింది.రాబోయే రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవైపు సీపీఎస్ అధ్యాపకుడిన్ని, మరోవైపు పాత పెన్షన్‌లో ఉన్న ఉపాధ్యాయున్ని అభ్యర్థులుగా పోటీలో నిలిపామని చెప్పారు. సీపీఎస్, ఓపీఎస్ అనే తేడా లేకుండా.. ఉపాధ్యాయ వర్గం వీరి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సీపీఎస్ విధానంపై రెఫరెండంగా బరిలో ఉంటున్నామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులకు గొప్ప అవకాశం వచ్చిందని యూనియన్ నేతలు వివరించారు. ఈ ఓటు హక్కుతో సీపీఎస్ సంఘ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పించింది. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించనున్నారు.

# మెట్రో అనుమతుల కోసం ఎదురు చూపులు



హైదరాబాద్, డిసెంబర్ 10 : హైదరాబాద్ మహానగరం తెలంగాణకు గుండెకాయ లాంటిది. ఇంకా చెప్పాలంటే బంగారు బాతు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఈ భాగ్యనగరాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ సర్కార్ సంకల్పించింది. అందులో భాగంగా రూపొందించిన కీలకమైన ప్రణాళికల్లో మెట్రో విస్తరణ ప్రాజెక్ట్ ప్రధానమైనది. నగరంలో కనెక్టివిటీ పెంపు, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ లక్ష్యాలుగా ఉన్న రెండో దశ విస్తరణను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కానీ సీఎం సంకల్పానికి కేంద్ర ప్రభుత్వ సహకారం సహకారం కానరావడం లేదు. రెండో దశ విస్తరణలో భాగంగా 5 కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాలను నిర్మించేందుకు రూ.24,269 కోట్ల వ్యయంతో పంపించిన డీపీఆర్‌పై కేంద్ర కేబినెట్ సానుకూల స్పందించలేదు.ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి మెట్రో విస్తరణ ప్రాధాన్యతను వివరించిన కేంద్రంలో చలనం కనిపించలేదు. శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో హైదరాబాద్ మెట్రో విస్తరణ ప్రస్తావన రాలేదు. అయితే వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న ఢిల్లీలో మెట్రో విస్తరణకు మోదీ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.6,230 కోట్ల వ్యయంతో 26.43 కిలోమీటర్ల మేర రిథేలా-నరేలా-నాథ్‌పూర్ కారిడార్‌ను నిర్మించేందుకు ఆమోద ముద్రవేసింది. ఢిల్లీ-హర్యానా మధ్య నిరంతరాయ ప్రయాణానికి ఈ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపామని రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ ప్రకటించారు.హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చాలా స్పష్టతతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు దక్కకముందే అన్ని విధాలా సంసిద్ధమవ్వాలని, గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే పనులు వేగంగా మొదలుపెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. డీపీఆర్‌ను కూడా పంపించడం, సీఎం రేవంత్ స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిశారు. డీపీఆర్‌కు ఆమోదం తెలపడంతో పనులు మొదలు పెట్టేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. దీంతో హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సానుకూలంగా ఉన్నట్టు సంకేతాలు వెలువడ్డాయి. కానీ వాస్తవ రూపంలో అది కనిపించలేదు. కేంద్ర కేబినెట్‌లో ఈ అంశం ప్రస్తావనకు రాలేదు. అనుమతులు దక్కితే పనులు మొదలుపెట్టవచ్చని ఎదురుచూస్తున్న ప్రభుత్వానికి నిరాశే మిగిలింది.వాస్తవానికి కేసీఆర్ సర్కారు హయాంలోనే హైదరాబాద్ రెండోదశ మెట్రో విస్తరణ పనులు జరగాల్సి ఉంది. కానీ అడుగు ముందుకు పడలేదు. దీంతో దేశంలోని ఇతర ప్రధాన నగరాలు మెట్రో విస్తరణ విషయంలో ముందుకెళుతున్నా హైదరాబాద్ మాత్రం వెనుకంజలో నిలవాల్సి వచ్చింది. ఆయా నగరాల్లో మెట్రో విస్తరణలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. కానీ హైదరాబాద్ మెట్రో విషయంలో మాత్రం సానుకూల వైఖరి కనిపించడం లేదు. ముంబై, చెన్నై నగరాల్లో పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి మెట్రోను విస్తరిస్తున్నారు. కానీ హైదరాబాద్‌కు ఎప్పటికప్పుడు మొండిచెయ్యి చూపిస్తుండడంతో విస్తరణ విషయంలో 3వ స్థానానికి పరిమితమైంది. ఇంకా నిర్లక్ష్యం చేస్తే మరింత కిందికి దిగజారే అవకాశాలు కనిపిస్తున్నాయి.మెట్రో రైలు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ ప్రాజెక్టులు కేంద్ర పరిధిలో ఉంటాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పీపీపీ విధానంలో విస్తరణ చేపడతాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి నిధులు కేటాయించాల్సి ఉంటుంది. డీపీఆర్ ప్రకారం హైదరాబాద్ మెట్రో విస్తరణ అంచనా రూ.24,269 కోట్లు ఉండగా 30 శాతం మేర (రూ.7,313 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం, 18 శాతం (రూ.4,230 కోట్లు) కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. మిగతా 52 శాతం నిధులను పీపీపీ విధానం, రుణాల రూపంలో సమీకరించాల్సి ఉంటుందిఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టుకు ఎన్ని నిధులు అవసరమైన విడుదల చేస్తానని తన దృక్పథాన్ని స్పష్టం తెలియజేశారు. నాలుగేళ్లలోనే పనులు పూర్తవుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపించిన డీపీఆర్‌కు ఇంకా అనుమతి ఇవ్వకపోవడం, పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయా అనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేంద్రంలో ఉన్నది బీజేపీ సర్కారు కావడం.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువై ఉండడంతో తాత్సారం జరుగుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి పలు రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇవ్వడంతో పాటు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో కనిపించడం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరి హైదరాబాద్ మెట్రో విస్తరణ అనుమతి, నిధుల కేటాయింపు విషయంలో ఎలా వ్యవహరించనుందో చూడాలి.హైదరాబాద్ ప్రజా రవాణాలో మెట్రో చాలా ముఖ్యమైనదిగా మారిపోయింది. ప్రస్తుతానికి మూడు కారిడార్లలోనే నడుస్తున్నప్పటికీ సగటున 5 లక్షలకు పైగా మంది రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతిపాదిత 5 కారిడార్లు కూడా అందుబాటులోకి వస్తే హైదరాబాదీలకు మరింత ఉపశమనం దక్కుతుంది. ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తగ్గుతాయి. అంతేకాదు నగరంలో కనెక్టివిటీ పెరుగుతుంది. ఎందుకంటే రెండోదశలో ప్రతిపాదించిన మార్గాలన్నీ మొదటి దశలోని మూడు కారిడార్లకు కొనసాగింపుగా ఉన్నాయి. రెండో దశలో డీపీఆర్ ఇవే. నాగోల్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు 36.8 కి.మీ. రాయదుర్గం-కోకాపేట నియోపొలీస్- 11.6 కి.మీ. ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట 7.5 కి.మీ. మియాపూర్- పటాన్‌చెరువు 13.4 కి.మీ. ఎల్‌బీనగర్ హయత్‌నగర్ 7.1 కి.మీ.

# ఆ ఆరుగురి ఎవరు..

## అడగడుగునా అడ్డుపడుతున్న నల్గొండ నేతలు

నల్గొండతత డిసెంబర్ 10 : తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది. డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు. తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం సీఎంతో పాటు 11 మంది మంత్రులు ఉన్నారు.క్యాబినేట్‌లోకి ఇంకా ఆరుగురిని తీసుకునే అవకాశం ఉంది. ఈ ఆరుగురి ఎంపిక విషయంలో రాష్ట్ర ముఖ్యనేతలు ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ పెద్దలతో చర్చలు చేశారు. కానీ సమీకరణాలు కుదరకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. వాస్తవానికి ఉన్న ఆరు బెర్తుల కోసం ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని క్యాబినేట్ కూర్పు చేయాలని భావించారు.ప్రధానంగా మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడడానికి ఒకే ఒక అంశం అడ్డంకిగా మారిందంటూ కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ పెద్దలు కొందరికి కమిట్‌మెంట్ ఇచ్చారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇవ్వడంతో పాటు గెలిపించుకొని వస్తే.. మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తామనే హామీ ఇచ్చినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ హామీని నిలబెట్టుకోవాలని రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారు. కానీ ఈ హామీ నెరవేర్చాలంటే కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.ఉమ్మడి నల్లగొండ నుంచి ఇప్పటికే ఇద్దరు సీనియర్ నేతలు మంత్రివర్గంలో ఉన్నారు. జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు కావడం.. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి ఇస్తే సామాజిక సమతూకం దెబ్బతినే ప్రమాదం ఉందని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ముగ్గురు రెడ్లు కావడం అందులోనూ కోమటిరెడ్డి ఫ్యామిలీ నుంచి ఇద్దరికి ఇచ్చినట్లవుతోంది.దీని వల్ల పొలిటికల్‌గా విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తుందనే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నారట. అంతేకాదు అదే జిల్లా నుంచి ఇతర సామాజికవర్గాలైన బీర్ల ఐలయ్య, బాలు నాయక్ పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ కూర్పును ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంలో క్లారిటీ రావడం లేదట. మరోవైపు రాజగోపాల్ రెడ్డి నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. హామీ ఇచ్చినప్పుడు ఈ సమీకరణాలు తెల్వదా అని ప్రశ్నిస్తున్నట్లు టాక్. దీంతో పార్టీ పెద్దలు డైలమాలో పడుతున్నారు. ఈ ఒక్క రీజన్ వల్లే మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతున్నట్లు పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి వాళ్లలో ఆశలు చిగురిస్తుంటాయ్. ఆయన హస్తినా నుంచి వచ్చాక గుడ్ న్యూస్ ఏం లేదని తెలిసి..సల్లబడిపోతారు. ఇట్ల పది సార్లు ఎదురుచూసి..ఎప్పుడైతే అప్పుడే అని అనుకుంటున్నారు. జరిగితే మాత్రం బెర్త్ దక్కేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదన్న చర్చ జరుగుతోంది. అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఈ సారి ఎలాగైనా తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట.మొత్తానికి నల్లగొండ పాలిటిక్స్ కారణంగా మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బుజ్జగిస్తారా.. లేదా క్యాబినేట్‌టోకి తీసుకుంటారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌గా మారింది. మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు ముహూర్తం తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు

# రాములమ్మకు కలిసి రాని కాలం



హైదరాబాద్, డిసెంబర్ 10 : ప్రతిఘటన.. కర్తవ్యం.. రాములమ్మ.. ఇలా ఎన్నో హిట్ మూవీల్లో నటించి మాస్ ఇమేజ్ తెచ్చుకున్న విజయశాంతి.. ఈ మధ్య ఎక్కడా కనిపించడం లేదు. సరిలేరూ నీకేవ్వరూ చిత్రంతో సినిమాల్లో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టినా.. ఆ తర్వాత మాయమైపోయారు. సినిమాల్లో సక్సెస్ ఫుల్ గా రాణించినా.. పొలిటికల్‌గా మాత్రం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ఎదుర్కొంటున్నారు కూడా..!సినిమా రంగంలో మంచి హవా కొనసాగుతున్న రోజుల్లోనే పొలిటికల్ అరంగ్రేట్ చేసి, భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ జాతీయ నేత ఎల్.కే.అద్వానీకి దగ్గరగా పనిచేశారు. అద్వానీ రథయాత్రల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా బీజేపీకి గుడ్ బై చెప్పారు. తల్లి తెలంగాణ పార్టీ స్థాపించి ప్రత్యేక రాష్ట్రం కోసవ పోరాటం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీని అప్పటి టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. కేసీఆర్ స్వయంగా విజయశాంతిని పదో చెల్లిగా అభివర్ణించారు.అప్పటి టీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభ సభ్యురాలుగా విజయం సాధించారు. తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో పెట్టిన సందర్భంలో ఆమె బీఆర్ఎస్ నుంచి లోక్‌సభలో ఉన్న ఏకైక ఎంపీ. ఆ తర్వాత కేసీఆర్.. ఆమెను పార్టీ నుంచి పక్కన పెట్టారు. వెంటనే విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ పొలిటికల్ గా మళ్లీ టర్న్ తీసుకున్నారు. 2019 ఎన్నికలు ముగిసిన వెంటనే.. మళ్లీ బీజేపీ గూటికి చేరుకున్నారు విజయశాంతి. మునుగోడు ఉప ఎన్నిక ముందు వరకు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. మునుగోడు ఉప ఎన్నిక ముగిసిన వెంటనే? ఆమె మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు.హస్తం పార్టీలో చేరిన తర్వాత ఆమెకు పెద్దగా ప్రయారిటీ మాత్రం దక్కలేదు. పార్టీ నేతలు ఆమెను ఎవరూ పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొత్తలో సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో ట్వీట్లు చేస్తూ.. నేనున్నాను అని గుర్తు చేస్తూ ఉండేది. ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరూ ఆమెను పట్టించుకోవడం లేదట. దీంతో రాములమ్మది రాజకీయ అధ్యాయం ముగిసినట్లేనా ? అన్న చర్చ పార్టీలో నడుస్తోంది. పార్టీలు తరచూ మారడం ఆమెకు పెద్ద మైనస్ గా మారినట్లు చెప్పుకుంటున్నారు. రాజకీయాల్లో అడుగులు తడబడితే ఎలా ఉంటుందో చెప్పడానికి విజయశాంతి బెస్ట్ ఎగ్జాపుల్ అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# నాగబాబుకు మంత్రి పదవి



విజయవాడ, డిసెంబర్ 10 : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఏపీ కేబినెట్ లో చోటు దక్కనుందని సమాచారం. నాగబాబును మంత్రివర్గంలోని తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. కూటమి పార్టీల పొత్తుల్లో భాగంగా జనసేనకు 4 మంత్రి పదవులు కేటాయించారు.ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు మంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. ఆయనకు కేబినెట్‌లో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక నిర్ణయం వెలువడనున్నట్లు సమాచారం. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నాగబాబు... పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తారు. ఇటీవల ఎన్నికల్లో నాగబాబు ఎంపీగా పోటీ చేయాలని భావించినా పొత్తుల్లో పోటీ సాధ్యపడలేదు. దీంతో ఆయనను రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. ఏపీలో మూడు రాజ్యసభ సీట్లు ఖాళీ అవ్వగా...జనసేన నుంచి నాగబాబు పేరు వినిపించింది. అయితే నాగబాబు రాజ్యసభకు వెళ్లేందుకు సిద్ధంగా లేకపోవడంతో...ఆయనకు మంత్రి పదవి కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఏపీలో అసెంబ్లీ స్థానాలను అనుసరించి 25 మందిని మంత్రులుగా నియమించవచ్చు. ప్రస్తుత కేబినెట్ లో 24 మంది మంత్రులు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచిన జనసేన మూడు మంత్రి పదవులు తీసుకుంది. ఆ పార్టీ నుంచి పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్ మంత్రులుగా ఉన్నారు. పొత్తుల్లో భాగంగా జనసేనకు 4, బీజేపీకి ఒక మంత్రి పదవి కేటాయించారు. మిగిలిన ఒక్క మంత్రి పదవిని తాజాగా జనసేన నుంచి ఖరారు చేశారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నాగబాబును కేబినెట్ లోకి తీసుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు గానూ బీజేపీ నుంచి ఒకరిని, టీడీపీ నుంచి ఇద్దర్ని ఎంపిక చేయాలని కూటమి పార్టీలు నిర్ణయించాయి. బీజేపీ తమ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్. కృష్ణయ్య పేరును ఖరారు చేసిది. టీడీపీ బీద మస్తాన్‌రావు, సానా సతీష్ పేర్లు ఖరారు చేసింది. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు ఇటీవల తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరిద్దరూ టీడీపీ చేరారు. ఖాళీ అయిన ఈ రెండు స్థానాలకు మళ్లీ వారికే ఛాన్స్ దక్కుతుందని భావించగా...లిస్ట్ లో ఓ పేరు మారింది. మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని సానా సతీష్ కు కేటాయించింది టీడీపీ. రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించింది. మరోస్థానాన్ని మాత్రం బీద మస్తాన్ రావుకు కేటాయించింది.ఈ ముగ్గురూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

# 6 నెలలు... గ్యాస్‌తో సరే...

విజయవాడ, డిసెంబర్ 10 : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తోంది. అయితే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో మాత్రం ప్రభుత్వం పెద్దగా ఫోకస్ పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను నాలుగువేల రూపాయలకు పెంచుతూ దానిని పంపిణీ చేస్తున్నారు. తర్వాత మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం ప్రారంభించారు. అదీ నవంబరు నెలలోనే. అంతే తప్ప ఆరు నెలల్లో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పెద్దగా దృష్టిపెట్టలేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఆరు నెలలు అంటే ఒక ప్రభుత్వానికి చిన్న సమయమే కావచ్చు. కానీ ప్రజలకు మాత్రం అది ఎక్కువ సమయమే అవుతుంది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే... ఎందుకంటే గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి బేరీజు వేసుకుంటారు. ఆ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల్లో జనం ఇస్తున్నది అత్తెసరు మార్కులేనని చెప్పాలి. మద్యం దుకాణాలను ప్రయివేటు పరం చేయడంతో పాటు అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చి మందుబాబులకు కొంత ఊరట కలిగించారు. ఉచిత ఇసుక విధానం అమలు చేసింది. అలాగే అన్న క్యాంటిన్లను అందుబాటులోకి తెచ్చి పేదల కడుపు నింపే ప్రయత్నంలో కొంత సక్సెస్ అయ్యారు. అయితే ఆరు నెలల నుంచి గత ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు తప్పించి తాము అమలు చేయాల్సిన హామీల గురించి మాత్రం మాట్లాడటం లేదు. నెలకు ఆడబిడ్డకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, రైతు కు పెట్టుబడి సాయం, విద్యార్థులకు వసతి దీవెన వంటివి మాత్రం అమలు చేయలేదు.గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ ఒక క్యాలెండర్ ను రూపొందించుకుని దాని ప్రకారం ఖచ్చితంగా ఆ డేట్ కు మాత్రం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేవారు. వివిధ పథకాల కింద లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు లబ్ది పొందిన ఇల్లు ఉందంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. కానీ ఇప్పుడు ఆరు నెలల నుంచి నగదును జమ చేయడం లేదు. కేవలం పింఛను మొత్తాన్ని నేరుగా లబ్దిదారులకు అందచేస్తున్నారు. అలాగే మొన్నఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించి సొమ్మును జమ చేశారు. అంతే తప్ప మరే పథకం గ్రౌండ్ చేయలేదు. దీనికి ప్రధాన కారణం..ఖజానా ఖాళీ అని చెబుతున్నారు. గత ప్రభుత్వం చేసినఅప్పులకు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని పదే పదే చెబుతున్నారు. కానీ ప్రజలు గత ప్రభుత్వం చేసిన అప్పులను పట్టించుకోరు.ఇప్పుడు ఏం చేశారన్నదే వారికి కావాల్సింది. ఇక వాలంటీర్లకు పదివేల రూపాయల నెల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోలేదు. కనీసం సూపర్ సిక్స్ హామీలను ఎప్పుడు అమలు పరుస్తామన్న తేదీలను కూడా ప్రభుత్వం చెప్పలేనిపరిస్థితుల్లో ఉంది. ఒకవైపు డబ్బులు లేవంటూనే మరొక వైపు రాజధాని అమరాతి నిర్మాణం కోసం పెద్దయెత్తున నిధులను వెచ్చించడం, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు ఆమోదం తెలపడం వంటివి కూడా విమర్శలకు కారణమయ్యాయి.ఇది పేదల ప్రభుత్వం కాదన్న అభిప్రాయం నెలకొల్పేలా కూటమి ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చెప్పకతప్పదు. ఇప్పటికైనా సంక్షేమ పథకాలపై కూటమి ప్రభుత్వం ఫోకస్ పెట్టకపోతే ప్రజల్లో వ్యతిరేకత పెరిగే అవకాశముంటుందని విశ్లేషకులు సయితం హెచ్చరిస్తున్నారు.

# ఆపరేషన్ గరుడలో దిమ్మ తిరిగే నిజాలు

విశాఖపట్టణం, డిసెంబర్ 10 : ఈ ఏడాది మార్చిలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ 'ఆపరేషన్ గరుడ' చేపట్టి విశాఖపట్నం పోర్టులో 25 టన్నుల ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ ఉన్న కంటైనర్‌ని స్వాధీనం చేసుకుంది.డ్రైడ్ ఈస్టులో డ్రగ్స్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు అనుమానం ఉందని, అందుకే ఈ కంటైనర్‌ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు అప్పుడు సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత.. అంటే డిసెంబర్ మొదటి వారంలో ఈ కంటైనర్‌లో ఉన్నది కేవలం ఇనాక్టివ్ డ్రైడ్ ఈస్ట్ మాత్రమేనని, డ్రగ్స్ కాదని విశాఖ కోర్టు (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ కోర్టు)కు సీబీఐ రిపోర్టు అందించింది.దీని ఆధారంగా ఆ కంటైనర్‌ను విడుదల చేసినట్లు విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ చెప్పారు.ఈ కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ కలిపివున్నట్లు అనుమానిస్తున్నామని, అందులో భాగంగానే కంటైనర్‌ను సీజ్ చేసినట్లు మార్చి 21న విడుదల చేసిన ప్రకటనలో సీబీఐ పేర్కొంది.ఎనిమిది నెలల తర్వాత, ఆ కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లేవని, కేవలం డ్రైడ్ ఈస్టేనని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో పేర్కొంది. పోర్టులో డ్రైడ్ ఈస్ట్ కంటైనర్‌లో డ్రగ్స్ అనవాళ్లు ఉన్నట్లు అనుమానించామని, ఆ తర్వాత శాంపిల్స్‌ను పరీక్షకు పంపగా.. వాటిలో డ్రగ్స్ అవశేషాలేమీ లేవని రిపోర్టు వచ్చినట్లు కోర్టుకు ఇచ్చిన నివేదికలో సీబీఐ పేర్కొంది.డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985 ప్రకారం 2024 మార్చి 22న కేసు (బీ/బ 52-ం) నమోదు చేసి కంటైనర్ నుంచి సేకరించిన 100 శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపించాం. దీనికి సంబంధించిన ఫలితాలను ఢిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (సీఎఫ్ఎస్ఎల్) జూన్ 21న అందజేసింది. ఇందులో ఎటువంటి నార్కోటిక్ డ్రగ్స్ కానీ, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ కానీ లేవని పేర్కొంది" అని సీబీఐ విశాఖ ఎన్డీపీఎస్ కోర్టుకు తెలిపింది.ఆ తర్వాత, సీజ్ చేసిన కంటైనర్‌ను సంధ్య ఆక్వాకు అప్పగించాలని కోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు, సంధ్య ఆక్వా కంపెనీకి అప్పగించినట్లు విశాఖ కస్టమ్స్ అధికారులు తెలిపారు."సీబీఐ విచారణ ముగిసింది. కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో ఎలాంటి డ్రగ్ సబ్‌స్టాన్స్ ఉన్నట్లు తేలలేదని సీబీఐ కోర్టుకు సమర్పించిన క్లోజర్ రిపోర్టులో పేర్కొంది. దాంతో మేం కంటైనర్‌ని విడుదల చేశాం" అని విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపాల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ తెలిపారు.ఏపీలో ఎన్నికల హడావుడి ఉన్న సమయంలో.. అంటే, ఈ ఏడాది మార్చి 21న విశాఖ పోర్టులో 25 టన్నుల డ్రగ్స్ దొరికాయంటూ వార్తలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా విశాఖలో దొరికిన అనుమానిత డ్రగ్స్ కంటైనర్ పైనే చర్చ జరిగింది.మరోవైపు రాజకీయ పార్టీలు ఈ కంటైనర్ మీదంటే, మీదంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నాయి.ఆ కంటైనర్‌ను ఆర్డర్ చేసిన సంధ్య ఆక్వా కంపెనీ ప్రతినిధులు మాత్రం తమకు రాజకీయ పార్టీలతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.బ్రెజిల్‌లోని డ్రైడ్ ఈస్ట్ సప్లై చేసే కంపెనీకి విశాఖపట్నంలోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ 25 టన్నుల డ్రైడ్ ఈస్ట్‌ను విశాఖకు డెలివరీ చేయాలంటూ ఆర్డర్ పెట్టింది. ఈ ఏడాది జనవరి 14న బ్రెజిల్ నుంచి బయలుదేరిన కంటైనర్ మార్చి 16న విశాఖ చేరుకుంది. బ్రెజిల్ నుంచి ఒక్కో బ్యాగు 25 కేజీల చొప్పున 1000 బస్తాలతో డ్రైడ్ ఈస్ట్ ఉన్న కంటైనర్ విశాఖకి చేరుకుంది. అయితే, ఈ కంటైనర్‌లో డ్రగ్స్ ఉన్నట్లు ఇంటర్‌పోల్ నుంచి తమకు సమాచారం అందిందని సీబీఐ పేర్కొంది.విశాఖ పోర్టుకు మార్చి 16న కంటైనర్ (ఎస్ఈకేయూ-4375380) చేరుకుంది. సీబీఐ ఈ కంటైనర్‌ను చెక్ చేసి.. దానిలో "డ్రగ్స్ కలిపి ఉన్నట్లు అనుమానాలున్నాయని" పేర్కొంటూ ఈ కంటైనర్‌ను సీజ్ చేసింది. విశాఖలోనే సిరిపురం అడ్రస్‌లో ఉంటున్న సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ ప్రతినిధులను పిలిచి వారి ఎదుటే పరీక్షలు నిర్వహించి.. అనుమానస్పద పదార్థాలను తాము "గుర్తించామని" చెప్తూ సీబీఐ ఈ కంపెనీపై కేసు నమోదు చేసింది.బ్రెజిల్‌లోని సాంటోస్ పోర్ట్ నుంచి విశాఖ చేరుకున్న కంటైనర్‌లో ఒక్కొక్కటి 25 కిలోల బరువున్న 1,000 బస్తాల డ్రైడ్ ఈస్ట్‌తో మిక్స్ చేసిన డ్రగ్స్ ఉన్నాయని అనుమానిస్తున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు.నార్కోటిక్స్ డిటెక్షన్ మెకానిజమ్‌లను ఉపయోగించి చేపట్టిన ప్రాథమిక పరీక్షల్లో ఈ కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ కలిపి ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు సీబీఐ మార్చి 21న విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది."మాకు సమాచారం అందగానే కంటైనర్‌ని సీజ్ చేసి కేసు నమోదు చేసి 100 నమూనాలు సేకరించాం. వాటిని సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించాం" అని సీబీఐ ఆ ప్రకటనలో తెలిపింది.ఆ శాంపిల్స్ ఫలితాలే 21 జూన్ లో సీబీఐకి అందగా.. వాటి ఆధారంగా కంటైనర్‌లోని డ్రైడ్ ఈస్టులో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లు లేవని చెప్తూ సీబీఐ విశాఖపట్నం (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) కోర్టుకు తెలిపింది.కంటైనర్‌ను పట్టుకున్నప్పటి నుంచి విశాఖ కోర్టుకు నివేదిక అందించడానికి మధ్య ఎనిమిది నెలల కాలం గడిచింది. ఎన్నికల సమయం కావడంతో సీబీఐ సీజ్ చేసిన ఈ కంటైనర్ అంశంపై వైఎస్సార్‌సీపీ, టీడీపీ మధ్య పొలిటికల్ వార్ నడిచింది.సంధ్య ఆక్వా కంపెనీ ఎండీ కూనం వీరభద్రరావు, సీఈవో కోటయ్య చౌదరికి బీజేపీ, టీడీపీ నేతలతో సంబంధాలున్నాయని వైసీపీ అరోపించింది. ఇదే సమయంలో వీరిద్దరికీ వైసీపీతో లింకులున్నాయని టీడీపీ, బీజేపీలు ఆరోపించాయి.

## మావోయిస్టుల బంద్ తో హై అలర్ట్

ములుగు, డిసెంబర్ 10 : మావోయిస్టులు సోమవారం రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ములుగు జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏటూరునాగారం ఏజెన్సీలో పోలీసులు ఆదివాసీ గూడాలు, అడవుల్లో కూంబింగ్ ముమ్మరం చేశారు. పోలీసులు పలు వాహనాలు, లాడ్జీల్లో తనిఖీలు చేపట్టారు. ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు లాడ్జీల్లో ఉన్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెంచారు.

## కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బీఆర్ఎస్ ఎంపీల వినతి

ఖమ్మం, డిసెంబర్ 10 : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

రంగారెడ్డి, డిసెంబర్ 10 : మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు జరిపారు. గతంలో డీఈ దివ్య జ్యోతిపై తన భర్త అవినీతి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించి గతంలో ఆమె పనిచేసిన మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ జరిపారు. దివ్య జ్యోతి అప్రూవల్ చేసిన ఫైళ్లను పరిశీలించడానికి ఏసీబీ అధికారులు తమతో తీసుకుపోయారు.

## పెద్ద చెరువును కాపాడండి

రంగారెడ్డి, డిసెంబర్ 10 : పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సామ సంపూర్ణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కలిసి ఇలాంటి కుంభకోణాలు చేస్తున్నారని సిపిఐ నాయకులు ఆరోపించారు. సర్వేనెంబర్ 185 లో పెద్ద చెరువు కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేశారు. హైడ్రా కు ఫిర్యాదు రావడంతో అధికారులు సర్వే చేసారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి ప్రభుత్వ డబ్బులు దుర్వినియోగం చేశారు. పెద్ద చెరువు ఆక్రమిస్తూ 40 ఫీట్ల రోడ్డు కిలోమీటర్ మిరా ఈ రోడ్డు నిర్మాణం చేశారు చెరువు కబ్జా కోసమే ఈ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. ఈ విషయం పైన సీఎంని కలుస్తామని సిపిఐ నాయకులు అన్నారు.

## అనర్హ పెన్షన్ల ఏరివేతకు రంగం సిద్ధం

గుంటూరు, డిసెంబర్ 10 : రాష్ట్రంలో పెన్షన్లపై కీలక అప్‌డేట్ వచ్చింది. అనర్హ?ల పెన్షన్లు ఏరివేతకు రంగం సిద్ధమైంది. పెన్షన్లను తనిఖీ చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకేసింది. పైలట్ ప్రాజెక్ట్‌గా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఒక్కో సచివాలయాన్ని పరిగణనలోకి తీసుకున్నారు.పెన్షన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అనర్హుల ఏరివేతకు ముందడుగు వేసింది. ఈ మేరకు సెర్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) జి.వీరపాండియన్ సర్క్యులర్ జారీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ పెన్షనర్లను వెరిఫికేషన్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. పెన్షనర్ల వాస్తవ అర్హత స్థితిని నిర్ధారించడానికి పైలట్ ప్రాతిపదికన.. ఒక గ్రామం/వార్డు సెక్రటేరియట్‌లో పెన్షన్‌ల ధృవీకరణ చేయనున్నట్లు వివరించారు.సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వీరపాండియన్ స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల కష్టాలను తీర్చడానికి.. పెన్షన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వివరించారు. అందుకే అనర్హులను తొలగించి, అర్హులైన వారికి పెన్షన్లు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. పెన్షన్ల ఫిజికల్ ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం సెర్ప్ మొబైల్ అప్లికేషన్ రూపొందించింది. జిల్లా కలెక్టర్ల జాబితా ప్రకారం ఒక గ్రామం/వార్డు సచివాలయంలో పింఛన్ల పెన్షన్ల ఫిజికల్ ఫీల్డ్ వెరిఫికేషన్‌ను చేపట్టాలి. ఇతర మండలాల నుండి వెరిఫికేషన్ బృందాన్ని నియమించాలి. వెరిఫికేషన్ సిబ్బంది ఎంపిక చేసిన మండలంలో గతంలో పనిచేసి ఉండకూడదు. ఎంపీడీవోలు/మునిసిపల్ కమిషనర్లు వెరిఫికేషన్ అధికారులు/సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుంది. ఒక బృందానికి 40 మందిని కేటాయించాలి. ఎంపిక చేసిన సచివాలయంలో పెన్షనర్ల సంఖ్య ఆధారంగా బృందాలను ఏర్పాటు చేయాలి. బృందంలో మండల స్థాయి




అధికారి, సంబంధిత గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగి ఉండాలి. వెరిఫికేషన్ అధికారి, సిబ్బంది వివరాలను ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలి.

వెరిఫికేషన్ అధికారి మొబైల్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. సిబ్బంది పెన్షనర్ ఇంటికి వెళ్లి ప్రశ్నపత్రం ప్రకారం వివరాలను వెరిఫై చేయాలి. ఆపై వాటిని మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. పెన్షనర్ ఫోటో, ఆధార్ అథెంటికేషన్ రసీదు వస్తుంది. దానికి వెరిఫికేషన్ అధికారి మొబైల్ యాప్‌లో ఆయన/ఆమె వివరాలను సబ్మిట్ చేయాలి.ఫిజికల్ ఫీల్డ్ వెరిఫికేషన్ ఒక రోజులోపు పూర్తి చేయాలి.డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిజికల్ ఫీల్డ్ వెరిఫికేషన్‌కు హాజరవుతారు. వెరిఫికేషన్ ప్రక్రియను సమన్వయం చేస్తారు. సంబంధిత విభాగానికి చెందిన డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎల్‌డీవో)లు వెరిఫికేషన్ ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తారు. పింఛనుదారుల వాస్తవ స్థితిని పర్యవేక్షిస్తారు.పైలట్ వెరిఫికేషన్ డిసెంబర్ 10లోగా.. అంతకంటే ముందుగానే పూర్తి చేయాలి

## సర్వీస్ రోడ్డు కోసం ధర్నాకు దిగిన గ్రామస్తులు

నిర్మల్, డిసెంబర్ 10 : నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామస్తులు మా సర్వీస్ రోడ్డు మాకు కావాలంటూగ్రామస్థులు ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ పి డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ జాతీయ రహదారి మరమ్మత్తులో భాగంగానే సర్వీస్ రోడ్డుపై నుండి వాహనాలు వెళ్తాయని ఎన్ హెచ్ పి డి తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పనులు పూర్తయిన తమ గ్రామంలో నుండే వాహనాలు వెళుతుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. గ్రామంలోని రోడ్డుపై ప్రభుత్వ పాఠశాల, దేవాలయాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ రోడ్డుపై నుండే వాహనాలు వెళుతుండడంతో ప్రజలు, పశువులు ప్రమాదాల బారిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు. పనులు పూర్తయిన జాతీయ రహదారి పై నుండే వాహనాలు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తమ సమస్య పూర్తయ్యే వరకు ఆందోళన విరమించేది లేదని తెలిపారు. విషయం తెలుసుకున్న అధికారులు గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినిపించుకోకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

==============================

# కాగితాల్లోనే మద్యం ధరలు తగ్గింపు

ఒంగోలు, డిసెంబర్ 10 : ఏపీలో కొన్ని బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి పది రోజులు గడుస్తున్నా దుకాణాల్లో మాత్రం అమల్లోకి రావడం లేదు. పాత స్టాక్ పూర్తయ్యే వరకు అని మెలిక పెట్టడంతో మరికొన్ని వారాల పాటు ధరలు తగ్గే అవకాశం కనిపించడం లేదు.ఆంధ్రప్రదేశ్ మద్యం ధరల తగ్గింపు ప్రకటనలో మతలబు కనిపిస్తోంది. మూడు ప్రధాన బ్రాండ్ల మద్యం ధరల్ని తగ్గిస్తూ కొద్ది రోజుల క్రితం ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మద్యం ధరల్ని సవరించిన ప్రతి సందర్భంలో ధరల తగ్గింపు తక్షణం అమల్లోకి వస్తుందని ప్రకటించేది. అయితే ఇటీవల ఎక్సైజ్ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో



పాత స్టాక్ అమ్మకాలు పూర్తైన తర్వాత తగ్గింపు అమల్లోకి వస్తుందని డిస్టిలరీలకు అనుకూలంగా మెలిక పెట్టింది. దీంతో మద్యం బాదుడు కొనసాగుతోంది. వైసీపీ హయంలో ఉన్న ధరలే ఇంకా కొనసాగుతున్నాయితెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా డిమాండ్ ఉన్న మద్యం బ్రాండ్లలో కొన్ని బ్రాండ్లు తమ ధరల్ని తగ్గించుకున్నాయి. ఇందులో ప్రముఖ సినీనటుడి పేరుతో చలామణీలో ఉన్న బ్రాండ్ కూడా ఉంది. గత ఐదేళ్లలో ఏపీలో అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరల్లో 100 నుంచి 150శాతం పెరుగుదల నమోదైంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మద్యం అమ్మకాలు, ధరల దోపిడీపై టీడీపీ, జనసేన, బీజేపీలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించాయి.తాము అధికారంలోకి వస్తే ధరలు తగ్గిస్తామని టీడీపీ, జనసేనలు ఎన్నికల్లో విస్తృతం ప్రచారం చేశాయి. ఈ క్రమంలో సినీ నటుడి బ్రాండ్‌గా ప్రచారంలో ఉన్న ఓ మద్యం కంపెనీ ధరల్ని తగ్గించుకుంటున్నట్టు ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు చేయడంలో వెంటనే అమోదించడం జరిగిపోయింది. అయితే ఆ ధరలు తగ్గింపు మాత్రం జనానికి చేరలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మరికొన్ని వారాలకు సరిపోయే నిల్వలు ఏపీబీసీఎల్ గోదాముల్లో ఉంది.దుకాణాల్లో ఉన్న స్టాక్ కూడా ధరలు తగ్గించి పది రోజులైనా తరిగిపోవడం లేదు. ప్రస్తుతం విక్రయిస్తున్న బాటిళ్లపై 2024 సెప్టెంబర్‌లో తయారైనట్టు లేబుల్స్ ఉన్నాయి. ఈ లెక్కలో నవంబర్ చివరి వారంలో ఎక్సైజ్ ఉత్తర్వులు జారీ అయ్యే వరకు డిస్టిలరీల్లో మద్యం ఉత్పత్తి జరిగి ఉంటుంది. అవన్నీ పూర్తిగా అమ్మే వరకు జనం పాత ధరలకే మద్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండొచ్చని అంచనదక్షిణాది రాష్ట్రాల్లో మద్యం విక్రయాలతో ఖజానా నింపుకోవచ్చని వైసీపీ హయంలో రుజువైంది. ఏపీలో మద్యం ధరలు గణనీయంగా పెంచడం ద్వారా రెవిన్యూ పెంచుకోవడంతో ఆ తర్వాత తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లో కూడా మద్యం ధరలు పెరిగాయి. అయితే తమిళనాడులో మాత్రమే ఏపీతో పోలిస్తే కొద్దిగా ధరలు అధికంగా ఉన్నా కర్ణాటక, తెలంగాణల్లో ధరలు తక్కువే.ఐదేళ్లుగా చుక్కలనంటుతున్న మద్యం ధరలతో ఖజానాకు భారీగా ఆదాయం వస్తున్న ప్రజల జేబులకు మాత్రం భారీగా చిల్లు పడుతోంది. 2019 జూన్ ధరలతో పోలిస్తే 2024 జూన్‌కు మద్యం ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. ఏపీలో అక్టోబర్ 16నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో వేలంలో దక్కించుకున్న వారి ఆధ్వర్యంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నివేదిక రావడానికి ముందే ధరలు తగ్గుముఖం పట్టడం చర్చనీయాంశంగా మారింది. .రాష్ట్రంలో మద్యం ధరలను తగ్గించడానికి మూడు పాపులర్ కంపెనీలు ముందుకు వచ్చాయి. ప్రముఖ సంస్థల ప్రతిపాదనలకు ఎక్సైజ్ శాఖ వాటి ఆమోదం తెలిపింది. తగ్గించిన ధరలను అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రస్తుతం దుకాణాల్లో పాత ఎమ్మార్పీలతో ఉన్న బాటిళ్లను ఆ ధరలకే విక్రయిస్తారు. కొత్తగా వచ్చే స్టాకును తగ్గించిన ధరలతో అమ్ముతారు. ఏపీలో గత ఐదేళ్లలో ప్రముఖ బ్రాండ్ల విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. తాజాగా అన్ని బ్రాండ్లను విక్రయించుకోడానికి అనుమతిస్తున్నారుధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని వైసీపీ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. 2019 జూన్ నాటికి మాన్షన్ హౌస్ 760 ఎంఎల్ బాటిల్ రూ.430 ఉండేది. వన్ లీటర్ బాటిల్ రూ.490కు విక్రయించేవారు.రాయల్ చాలెంజ్ సెలెక్ట్ గోల్డ్ విస్కీ క్వార్టర్ ధర రూ.230 నుంచి రూ.210కి తగ్గింది. ఇదే బ్రాండ్ ఫుల్ బాటిల్ ధర రూ.920 నుంచి రూ.840కి తగ్గించారు. యాంటిక్విటీ బ్లూ విస్కీ ఫుల్ బాటిల్ ధర రూ.1600 నుంచి రూ.1400కు తగ్గింది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు దాటింది. మద్యం ధరల తగ్గింపు మాటటుంచితే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వ ఆదాయం కూడా కోల్పోయిందనే విమర్శలు ఉన్నాయి. మద్యం ధరలపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. త్వరలో ఈ కమిటీ అన్ని బ్రాండ్ల కంపెనీలతో చర్చించి ధరల సవరణపై సిఫారసు చేయనుంది. అందుకు అనుగుణంగా కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. కమిటీ నిర్ణయించక ముందే కొన్ని బ్రాండ్లు రేట్లు తగ్గించుకుంటున్నాయి. మరో రెండు ప్రముఖ బ్రాండ్ల మద్యం ధరలు రెండు మూడు రోజుల్లో ధరలు తగ్గించనున్నాయి.హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో మద్యం ధరల సవరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారుమద్యం ఉత్పత్తి సంస్థలు నేరుగా విక్రయించే అవకాశం లేకపోవడంతో తమ మద్యాన్ని ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్‌కు సరఫరా చేస్తుంటాయి. మద్యం గరిష్ట ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. డిస్టిలరీలు ప్రభుత్వానికి సరఫరా చేసే ధరను బేసిక్ ధరగా పరిగణిస్తారు. ఈ ధరపై ఎక్సైజ్ డ్యూటీ విధిస్తారు. ఆ మొత్తానికి స్పెషల్ మార్జిన్, హోల్‌సేల్ ట్రేడ్ మార్జిన్ విధిస్తారు. ఈ పన్నులన్నీ విధించిన తర్వాత వచ్చేదానిపై వ్యాట్ వసూలు చేస్తారు. ఈ మొత్తం ధరపై 20 శాతం రిటైలర్ మార్జిన్ విధిస్తారు. ఈ మొత్తంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ వేస్తారు. పన్నులన్నీ కలిపిన తర్వాత కొనుగోలుదారుడికి అందించే ధరను ఎమ్మార్పీగా ముద్రిస్తారు.మద్యం ఉత్పాదక ధరతో పోలిస్తే ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నులే అధికంగా ఉంటున్నాయి. వైసీపీ హయంలో రకరకాల పేర్లతో మద్యం ఆదాయాన్ని పెంచుకునే ప్రయత్నాలు జరిగాయి. మద్యం బేసిక్ ధర ఆధారంగా అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ విధిస్తారు. ఇలా వసూలు చేసే పన్ను ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్‌పై 137 శాతం నుంచి 226 శాతం వరకు ఉంటుంది. కొన్ని బ్రాండ్లపై ఉత్పాదక వ్యయం కంటే అధికంగా పన్నులు చెల్లిస్తున్నారు. బీర్లపై 211శాతం, వైన్‌పై 187శాతం, రెడీ టు డ్రింక్స్‌పై 39శాతం వసూలు చేస్తున్నారు.

# పెద రాయుడు ఇంట పెద్ద పంచాయితీ

తిరుపతి, డిసెంబర్ 10 : సినీ యాక్టర్ మంచు మోహన్ బాబు కుటుంబంలో హైడ్రామా కొనసాగుతుంది. కుటుంబంలో విభేదాలు తలెత్తాయని నిన్నటి నుంచి వార్తలు వస్తున్నాయి. మశిక్షణకు పెట్టింది పేరు, సమయపాలనకు మారు పేరు, గౌరవమర్యాదలకు ఇంటి పేరు అని చెప్పుకునే యాక్షన్ కింగ్ మంచు భక్తవత్సల నాయుడు.. అదేనండి మంచు మోహన్ బాబు కుటుంబంలోని విభేదాలు ఒక్కసారి బ్లాస్ట్ అయ్యాయి. తెలుగు ఇండస్ట్రీలో చాలా క్రమశిక్షణతో కూడుకున్న ఫ్యామిలీ అని మంచు కుటుంబానికి ఇన్ని రోజులు ఒకింత మంచి పేరే ఉండేది. అందుకు కారణం మోహన్ బాబు డిసిప్లేన్ అని చెప్తుంటారు. ఆయన పెంపకంలో పెరిగిన పిల్లలు కూడా అంతే డిసిప్లేన్‌గా ఉంటారని అందరూ అనుకుంటారు. ఇన్నాళ్లూ అలాగే ఉన్నారు కూడా.మంచు



మోహన్ బాబుకు.. మంచు విష్ణు, మంచు లక్ష్మీ ప్రసన్న, మంచు మనోజ్.. ముగ్గురు పిల్లలు అని అందరికీ తెలిసిన విషయమే. ముగ్గురికీ పెళ్లిళ్లయి.. అందరికీ పిల్లలు కూడా ఉన్నారు. అందులో మనోజ్‌కు మొదటి భార్యతో విడాకులై.. భూమ అఖిల ప్రియ సోదరి మౌనికను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు వాళ్లకు కూడా ఓ పాప జన్మించింది. అది వేరే విషయం అనుకోండి. అయితే.. గత కొంత కాలంగా మంచు వారి ఫ్యామిలో గొడవలు జరుగుతున్నట్టు లీకులు వస్తున్నాయి. ఆ మధ్య మనోజ్ ఇంటికి వచ్చి విష్ణు దాడి చేశాడంటూ ఓ వీడియో విడుదల చేసి.. మళ్లీ అదంతా ఉత్తుత్తిదే.. ప్రాంక్.. రియాల్టీ షో అని ఏదేదో చెప్పి బయటికి రాకుండా బాగానే కవర్ చేశారు. కట్ చేస్తే.. ఎన్నాళ్ల నుంచి రగులుతుందో కానీ.. మంచువారి విభేదాలు బయటపడ్డాయి. కేవలం బయటపడటమే కాదు.. పోలీస్ స్టేషన్ వరకూ వెళ్లింది వాళ్ల పంచాయితీ.మంచు మనోజ్ పై మోహన్ బాబు మనుషులు దాడి చేశారని డయల్ 100 నెంబర్ కు ఫోన్ కాల్ వచ్చింది. అదే సమయంలో మోహన్ బాబు ఇంటి నుంచి కూడా పోలీసులకు కాల్ వచ్చిందంటున్నారు. అయితే మంచు ఫ్యామిలీలో జరుగుతున్న ఈ పరిణామాలు ఆ కుటుంబాన్ని వీధికెక్కించాయి. మంచు మనోజ్ గాయపడి నిన్న ఆసుపత్రిలో చికిత్స కూడా చేయించుకున్నారు. వైద్యుల నివేదికలో మంచు మనోజ్ కు స్వల్ప గాయాలయ్యాయని కూడా తెలిసింది. పోలీసులు మాత్రం ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు కానీ ఆఫ్ ది రికార్డుగా వారు చెబుతన్నారు. మంచు మోహన్ బాబు ఇంట్లో గొడవలు ఆస్తికి సంబంధించినవేనన్న ప్రచారం జరుగుతుంది. తిరుపతిలోని విద్యాలయానికి సంబంధించిన ఆస్తుల వివాదవే గొడవలకు కారణమని చెబుతున్నారు. మోహన్ బాబు తన ఆస్తులను పంచి పెట్టినప్పటికీ తిరుపతిలో ఉన్న ఆయన యూనివర్సిటీకి సంబంధించిన పంపకాలు జరగలేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మనోజ్ కు, మోహన్ బాబు మనుషులకు మధ్య గొడవలు జరిగినట్లు పెద్దయెత్తున నిన్నంతా ప్రచారం జరిగింది. కానీ మోహన్ బాబు టీం మాత్రం నిన్న ఈ మంచు కుటుంబంలో ఎలాంటి విభేదాలు లేవని, ఇంట్లో గొడవలు ఏమీ జరగలేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఆ ప్రచారాన్ని నమ్మవద్దని, తప్పుడు వార్తలు ప్రచురించవద్దంటూ కోరింది. అయితే జరుగుతున్న పరిణామాలు మాత్రం జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంట్లో మాత్రం ఏదో గొడవ జరిగిందని మాత్రం అర్థమవుతుంది. . మనోజ్ మాత్రం తన భార్యను తీసుకుని.. ఆస్పత్రికి కుంటుతూ వెళ్లి.. మీడియాకు ఫుల్ కవరేజే ఇచ్చాడు. దీంతో.. మంచు ఫ్యామిలీ ఏదో మతలబు జరుగుతోందని అందరూ కళ్లు పెద్దవి చేసుకుని వాళ్లింటిపై గట్టిగా ఫోకస్ పెట్టారు. పోలీసులకు మనోజ్ కంప్లైంట్ ఇవ్వటం.. ఆ వెంటనే మనోజ్ మీద మోహన్ బాబు ఫిర్యాదు చేయటంతో అందరికీ ఓ క్లారిటీ వచ్చేసింది. ఆస్తి విషయంలోనే వీళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయని స్పష్టమైపోయింది. ముందుగా మనోజ్ పోలీసులు ఫిర్యాదు చేశాడు. తన మీద కొంతమంది గుర్తుతెలియను దుండగులు దాడి చేశారని.. వాళ్లెవరో చూద్దామంటే.. పారిపోయారని.. ఎవరో దర్యాప్తు చేయాలంటూ కంప్లైంట్ చేశారు. ఆ వెంటనే.. తన కొడుకూ కోడలు (మనోజ్, మౌనిక) నుంచి తన ప్రాణానికి, తన ఆస్తులకు భద్రత లేదని.. రక్షణ కల్పించాలంటూ పోలీసులకు మోహన్ బాబు విజ్ఞప్తి చేస్తూ.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. మనోజ్, మౌనిక.. అసాంఘీక శక్తులతో కలిసి తనపై దాడికి ప్రయత్నిస్తున్నారంటూ పోలీసులకు మొరపెట్టుకున్నారు. చాలా పెద్ద లేఖను జత చేయటం గమనార్హం.మంచు మనోజ్ గాయాలు పాలు కావడంతో పాటు ఈరోజు తిరిగి 30 మంది బౌన్సర్లు అక్కడకు చేరుకుంటుండటం కూడా ఈ ప్రచారానికి మరింత ఊతమిస్తుంది. చాలా రోజులుగా అతిపెద్ద బడ్జెట్‌తో మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్.. "కన్నప్ప"ను భారీ తారాగణంతో తెరకెక్కిస్తున్నారు. అతిభారీగా ఖర్చుపెడుతున్న ఈ సినిమా నుంచి ఆ మధ్య శివయ్యా.. అంటూ ఓ టీజర్ కూడా వదిలారు. మరి.. ఉన్న ఆస్తినంతా పణంగా పెట్టి ఈ సినిమా తీస్తున్నాడని అన్న మీద తమ్ముడు ఏమైనా గుర్రుగా ఉన్నాడా.. లేదా రెండో పెళ్లి చేసుకుని తనకు తలవంపులు తీసుకొచ్చాడని చిన్న కొడుకును తండ్రి దూరం పెట్టాడా..? ఇంతకూ అంతా మంచివాళ్లే ఉంటే ఈ మంచు ఫ్యామిలీకి ఎక్కడ చెడింది. మరి ఈ కుటుంబంలో విధేయతతో ఉండే కన్నప్ప ఎవరు.. వెన్నంటే ఉంటూ కరెక్ట్ టైం చూసి వెన్నుపోటు పొడితే కట్టప్ప ఎవరన్నది తెలియాలంటే.. స్టే ట్యూన్డ్ టూ మంచు వారి ఇంట్లో రగులుతున్న కుంపటి.

# సింహపురిలో సైలెన్స్ ఎన్నాళ్లు...

నెల్లూరు, డిసెంబర్ 10 : నెల్లూరు జిల్లా ఒకప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. తొలి నుంచి కాంగ్రెస్ కు అండగా ఉండే జిల్లా నెల్లూరు జిల్లా. తర్వాత అది వైఎస్సార్ కాంగ్రెస్ కు షిఫ్ట్ అయింది. 2014 ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. 2019 ఎన్నికల్లో అయితే పది స్థానాలకు పదింటిలో ఫ్యాన్ పార్టీ జెండా ఎగిరింది. అయితే అదే 2024 ఎన్నికలకు వచ్చే సరికి రివర్స్ అయింది. నెల్లూరు జిల్లాలో వైసీపీ పూర్తిగా పడకేసింది. కనీసం ఒక్క స్థానంలో కూడా నెల్లూరు జిల్లాలో గెలవలేకపోయింది. పదికి పది స్థానాలను కూటమి పార్టీలే విజయం సాధించాయి. పట్టున్న నెల్లూరు జిల్లాలో ఫ్యాన్ పార్టీ పూర్తిగా వీక్ అయింది. నేతలున్నప్పటికీ జనం మాత్రం అడ్డం తిరిగారు. వైసీపీకి వ్యతిరేకంగా తీర్పు చెప్పారు. పేరున్న నేతలను కూడా జనం పట్టించుకోలేదంటే తేడా భారీగా కొట్టినట్లే. నెల్లూరు జిల్లాలో రెడ్డి సామాజికవర్గం బలంగా ఉంటుంది. గెలుపోటములను శాసించేది ఆ వర్గమే. ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు కూడా ఆ వర్గానికి చెందిన వారే. కానీ అదే వర్గం గత వైసీ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం చెందిందని అనుకోవాలి. రెడ్లు అడ్డం తిరగడంతోనే ఇంత దారుణమైన ఫలితాలు వచ్చాయని ఎన్నికల అనంతరం జరిగిన విశ్లేషణలలో అర్థమయింది. రెడ్డి సామాజికవర్గంతో పాటు వారి ప్రభావంతో మిగిలిన సామాజికవర్గాలు కూడా కూటమి వైపు నిలిచాయంటారు. అందుకే నెల్లూరు జిల్లాలో ఒక్క చోట కూడా వైసీపీ జెండా ఎగరలేదు. నిజానికి జగన్ నెల్లూరు జిల్లాపై పెద్ద హోప్స్ పెట్టుకున్నారు. తన సొంత జిల్లా అయిన కడప జిల్లా తర్వాత ఎక్కువగా తమ పార్టీని ఆదరించేది నెల్లూరు జిల్లా మాత్రమేనని విశ్వసించారు. కానీ జగన్ అంచనాలు బూమ్ రాంగ్ అయ్యాయి. కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఈ జిల్లాపై జగన్ పెద్దగా దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. అక్కడ నష్టనివారణ చర్యలు చేపట్టడానికి సిద్ధం కాలేదు. నెల్లూరు జిల్లాలో వైసీపీకి సీనియర్ నేతలకు కొదవలేదు. మేకపాటి కుటుంబం, ఆదాల, నల్లపురెడ్డి, నేదురుమిల్లి ఇలా చెప్పుకుంటూ పోతే అందరూ ఉద్దండులే. దక్కామొక్కీలు తిన్న నేతలే. తమ నియోజకవర్గాలపై పట్టున్న నేతలే. ముఖ్యమంత్రి జగన్ వద్ద అత్యంత సన్నిహితులుగా ఉన్నవారే. నియోజకవర్గాల అభివృద్ధి విషయంలో పట్టుబట్టి నిధులను సాధించుకునే స్థాయి ఉన్న నేతలు. నేరుగా ముఖ్యమంత్రితో పాటు సంబంధిత శాఖ మంత్రులను కలసి ఉత్తర్వులను విడుదల చేయించుకోగల సత్తా ఉంది. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు ఈ నేతలకు పెద్దగా ప్రయారిటీ లభించలేదంటారు. అలాగే రెడ్డి సామాజికవర్గం నేతలను కూడా దూరం పెట్టడంతోనే వైసీపీ అధినాయకత్వంపై గుర్రుతోనే స్థానికంగా ఉన్న లీడర్లను ఓడించారన్నది వాస్తవమని చెప్పకతప్పదు. జగన్ చేసిన పనుల వల్లనే నెల్లూరు జిల్లాలో పార్టీకి భారీ డ్యామేజీ జరిగిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.సరే.. వైఎస్ జగన్ ఇప్పుడు తాను మారానంటున్నాడు. గతంలో మాదిరిగా తన పాలన ఉండదని హామీ ఇస్తున్నాడు. అయినా సరే నెల్లూరు జిల్లా నేతలు ఎవరూ బయటకు రావడం లేదు. నెల్లూరు జిల్లాలో ఒక్క కాకాణి గోవర్థన్ రెడ్డి వాయిస్ మాత్రమే వినిపిస్తుంది. అంతే తప్పించి అనిల్ కుమార్ యాదవ్ కనిపించడం లేదు. ఆదాల ప్రభాకర్ రెడ్డి జాడలేదు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అయితా పయితా లేరు. మేకపాటి అడ్రస్ దొరకడం కూడా కష్టంగా మారింది. నేదురుమిల్లి కుటుంబ సభ్యులు కూడా కానరావడం లేదు. ఇలా వైసీపీకి నెల్లూరు నేతలు పెద్ద షాక్ ఇచ్చినట్లే కనపడుతుంది. నెల్లూరు జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలున్నప్పటికీ దాని ప్రభావం మరికొన్ని జిల్లాలపై పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే సింహపురిని తిరిగి సొంతం చేసుకోవాలంటే జగన్ నేరుగా రంగంలోకి దిగి నేతలకు తగిన హామీలు ఇచ్చి తీరాల్సిందే. లేకుంటే వారు ఎన్నికల నాటి వరకూ బయటకు వచ్చే అవకాశం కనిపించదు. అటూ ఇటు అయితే వారు పార్టీలు మారినా ఆశ్చర్యం పోవాల్సిన పనిలేదు. సో..నెల్లూరు జిల్లా?లో పార్టీ ప్రక్షాళనకు జగన్ ఇప్పటికైనా శ్రీకారం చుడతారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# కోటీశ్వరులు... బిచ్చగాళ్లు..

## అంతా టమోటా మహత్యం

హైదరాబాద్, డిసెంబర్ 10 : నిన్న మొన్నటి వరకూ టమాటా ఓ మోత మోగించింది. కొనాలంటేనే భయపడేలా చేసింది. సెంచరీ కొట్టి టమాటా సామాన్యులకు సవాల్ విసిరింది. ఆ తర్వాత.. చాలారోజుల వరకూ అరవై రూపాయలు.. కొద్దిరోజుల నుంచి నలభై రూపాయలు పలుకుతోంది. అయితే.. మారుతున్న మార్కెట్ పరిస్థితులతో టమాటా రేటు చిన్నగా దిగొచ్చింది. కొంతకాలంగా హెచ్చుతగ్గులతో నడుస్తున్న టమాటా ధర.. ఇప్పుడు ఒక్కసారిగా పతనమయింది. ఎంతలా అంటే.. ఊహించని రేంజ్‌లో పడిపోయింది. కిలో వంద రూపాయల వరకూ పలికిన టమాటా.. ఇప్పుడు ఒక్కరూపాయికి చేరుకోవడం టమాటా రైతులకు షాకిస్తోంది. టమాటా పండించిన రైతులను కోటీశ్వరులను చేసినట్లే.. బిక్షగాళ్లను కూడా చేస్తుంది. అందుకే టమాటా ధర కొన్ని నెలలు మాత్రం పెరుగుతుంటుంది. ప్రధానంగా సెప్టంబరు నుంచి నవంబరు నెల వరకూ టమాటా ధర బాగా ఎక్కువగా ఉంటుందని వ్యాపారులు చెప్పారు. ఆ సమయంలో పంట దిగుబడి తక్కువగా ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయి. టమాటా ఉత్పత్తి తక్కువగా ఉండటం వల్లనే ధరలు ఆ సమయంలో విపరీతంగా పెరుగుతుతాయి. మళ్లీ డిసెంబరు నెల నుంచి టమాటా పంట చేతికి అందుతుంది. అన్ని మార్కెట్‌లో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుంటారు. ఈ సమయంలో టమాటా ధర తక్కువగానే ఉంటుంది. వినియోగదారుడికి కూడా కిలో ఐదు రూపాయల నుంచి పది రూపాయలకు విక్రయిస్తుంటారు. ప్రస్తుతం టమాటా ధర బాగా పడిపోయింది. పత్తికొండ రైతు మార్కెట్లో కిలో టమోటా ధర రూపాయికి పడిపోవడంతో టమోటా రైతు ఆందోళన చెందుతున్నాడు. హైదరాబాద్ మార్కెట్లో డిమాండ్ లేకపోవడంతో టమోటా ధర తగ్గిందని చెబుతున్నారు. మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని చెప్పారు. నిన్న మొన్నటి దాకా కిలో పది నుండి 20 రూపాయలు పలికిన టమోటా ధర ఇప్పుడు రూపాయికి పడిపోవడంతో రైతు లబోదిబో మంటున్నాడు. టమాటా రైతు పరిస్థితి లాటరీలాగా మారింది. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో టమాటా ధర కుప్పకూలి ఒక్క రూపాయికి పడిపోయింది. కిలో టమాటా రూపాయి పలకడంతోపాటు రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. తెచ్చిన పంటను కొనడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోవడంతో టమాటాలను



రోడ్డు పక్కన పారబోసి వెళ్లిపోయారు రైతులు. అయితే.. పలు ప్రాంతాల నుంచి భారీగా టమాటా దిగుబడి వస్తుండటమే రేటు పడిపోవడానికి కారణమంటున్నారు స్థానిక రైతులు. సరుకు ఎక్కువ ఉండడంతో మార్కెట్‌లో టమాటా కొనేవారు లేకుండా పోయారని చెప్తున్నారు. ప్రధానంగా.. సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకూ పంట దిగుబడి తక్కువగా ఉండడంతో టమాటా ధర ఎక్కువగా ఉంటుందంటున్నారు వ్యాపారులు.. అదే సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయని తెలిపారు. కానీ.. డిసెంబర్ నుంచి టమాటా పంట చేతికి వస్తుండడంతో.. అన్ని మార్కెట్‌లలో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుండడంతో టమాటా ధర తక్కువగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా.. పతనమవుతున్న టమాటా ధర.. రైతులకు కన్నీళ్ళు మిగుల్చుతోంది.

హైదరాబాదులో కిలో 40 రూపాయలు

ఇతర ప్రాంతాలలో కిలో రూపాయి పలుకుతున్న టమాటా.. హైదరాబాదు లాంటి ఏరియాలలో కిలో 30 నుంచి 40 వరకు పలుకుతోంది. సెప్టెంబర్ ? నవంబర్, డిసెంబర్ తొలి వారంలో టమాటా కిలో 70 రూపాయల వరకు చేరుకుంది. డిమాండ్ కూడా అధికంగా ఉంది. ఏపీలో రూపాయి మాత్రమే పలుకుతున్న టమాటా.. హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వచ్చేసరికి 400 రెట్లు పెరగడం విశేషం. అయితే మధ్యలో వ్యాపారులు రవాణా ఖర్చులని, ఇతర ఖర్చులని చెప్పి ధరలను అమాంతం పెంచుతున్నారు. పండించిన రైతులు నష్టపోతుంటే.. వారు మాత్రం కోట్లను గడిస్తున్నారు. ఆరుగాలం పంట పండించిన రైతులకు మాత్రం అప్పులను, పుట్టెడు కష్టాలను మిగుల్చుతున్నారు.

# కొత్త చర్చకు దారి తీస్తున్న జపాన్ కల్చర్

టోక్యో, డిసెంబర్ 10 : ప్రస్తుతం జపాన్ జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అందువల్ల, దాని రాజధాని టోక్యో ఈ సమస్యను కొత్త మార్గంలో పరిష్కరించడానికి ప్రయత్నిస్తోంది. అదే వారానికి నాలుగు రోజుల పని విధానం. ఏప్రిల్ నుండి, టోక్యో మెట్రోపాలిటన్ ప్రభుత్వం తన ఉద్యోగులను వారానికి 4 రోజులు మాత్రమే పని చేయడానికి అనుమతించబోతోంది. వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌ను ఇంప్రూవ్ చేయడం, కుటుంబ వృద్ధిని ప్రోత్సహించడం ఈ విధానం లక్ష్యం. ఈ ఏడాది ప్రారంభంలో కొత్త విధానాలు వచ్చాయి. ఆరోగ్య, కార్మిక, సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రకారం.. దేశంలో జనవరి నుండి జూన్ వరకు 350,074 జననాలు నమోదయ్యాయి. ఇది 2023లో ఇదే కాలానికి సంబంధించిన గణాంకాల కంటే 5.7శాతం తక్కువ. 2023లో జపాన్ మొత్తం సంతానోత్పత్తి రేటు 1.2, టోక్యోలో జనన రేటు 0.99 కంటే తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు అనేది స్త్రీ తన జీవితకాలంలో కలిగి ఉన్న పిల్లల సంఖ్యను సూచిస్తుంది.వారానికి నాలుగు రోజుల పని విధానం పని సంస్కృతికి సంబంధించిన కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ ప్రకారం.. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్(రాఇఅఆ) దేశాలలో ఇంటి పనుల పరంగా పురుషులు, మహిళల మధ్య అంతరం అతిపెద్దది. జపాన్‌లోని స్త్రీలు పిల్లల సంరక్షణ, పెద్దల సంరక్షణ వంటి పనులు పురుషుల కంటే ఐదు రెట్లు ఎక్కువగా జీతం లేకుండా చేస్తారు. అయితే నాలుగు రోజుల పని వారాన్ని వలన పెద్ద సామాజిక మార్పు వచ్చే ఆస్కారం ఉంది. తక్కువ జనన రేటు పరిస్థితిని మార్చే దిశగా జపాన్ తీవ్ర చర్యలు తీసుకుంది. 90వ దశకం నుండి, ప్రభుత్వం కంపెనీలను ఉదారంగా తల్లిదండ్రుల సెలవులను అందించాలని కోరింది.ప్రపంచంలోనే ఎక్కువ యువతను కలిగి ఉన్నది మన దేశమే అని గర్వంగా చెప్పుకోవచ్చు. అందుకే మనది యువ భారతం అంటుంటాం. కష్టపడి పని చేసే యువ జనాభా ఎక్కువగా ఉండటమే మన దేశం బలం. అలాగే అభివృద్ధి చెంది ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన జపాన్ ఇప్పుడు తీవ్ర సమస్యను ఎదుర్కొంటోంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో జనాభా విపరీతంగా పెరిగిపోతుంటే, జపాన్‌లో మాత్రం పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా ఉంది. జపాన్‌లో జనాభా వరుసగా 15వ సంవత్సరం కూడా జనాభా భారీగా పడిపోయింది. జననాల సంఖ్య కంటే మరణాల సంఖ్య ఎక్కువ ఆ దేశంలో ఎక్కువగా ఉంది.అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంబంధిత గణాంకాల ప్రకారం దేశ జనాభాలో జపనీయుల సంఖ్య భారీగా తగ్గినట్లు పేర్కొంది. జనవరి 1, 2024 నాటికి జనాభా 12 కోట్ల 49 లక్షలుగా ఉంది. గతేడాది 7 లక్షల 30 వేల మంది జన్మించారు. మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 15 లక్షల 80 వేల మంది మరణించారు. 2009 నుండి జనాభా క్రమంగా తగ్గుతోంది. దేశంలో అత్యధిక మరణాల రేటు ఉంది. నవజాత శిశువుల సంఖ్య మరింత తగ్గింది. దేశ జనాభాలో సగానికి పైగా టోక్యో, కనగావా, ఒసాకా, ఐచి, సైతామా, చిబా, హ్యోగో, ఫుకుయోకా ప్రిఫెక్చర్‌లలో నివసిస్తున్నారు. ఈ పెద్ద నగరాల్లో జనాభా గణనీయంగా తగ్గుతోంది.యువత పెళ్లిళ్లపై ఆసక్తి చూపకపోవడమే ఆ దేశంలో జనాభా తగ్గుదలకు ప్రధాన కారణమని తెలుస్తోంది. పెళ్లయినా పిల్లలు పుట్టకపోవడంతో జనాభా బాగా తగ్గిపోతుంది. పెరుగుతున్న నిరుద్యోగం, అధిక జీవన వ్యయం, మహిళల పట్ల వివక్ష, ఇతర సమస్యలతో దేశ ప్రజలు బాధపడుతున్నారు. పెళ్లిళ్లు, పిల్లలు ఉన్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నా యువత నిర్ణయాల్లో పెద్దగా మార్పు రావడం లేదు. అందుకే ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య బాగా తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా నవజాత శిశువుల సంఖ్య నామమాత్రంగానే ఉందని అధికారులు చెబుతున్నారు. 2050 నాటికి జపాన్ తన జనాభాలో 40 శాతం కోల్పోయే ప్రమాదం ఉందని నివేదిక వెల్లడించింది.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

మంథని, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా.. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడిక్కడ తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు మంగళవారం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంకు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అపచారానికి తప్పకుండా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చి సోమవారం తెలంగాణ సచివాలయం ముందు నూతన విగ్రహ ఏర్పాటు చేసి ప్రారంభించాడన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం.. తెలంగాణ తల్లి విగ్రహం కాదని.. కాంగ్రెస్ తల్లి విగ్రహమని ఆరోపించారు. ఎవరికైనా తల్లి ఒకటే ఉంటుందని అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం మార్చాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు ఆకుల రాజబాబు, విజయ్ కుమార్, పోలు కనకరాజు, గొబ్బురి వంశీ ,మంథని లక్ష్మణ్ , వేముల లక్ష్మయ్య, బడికెల శ్రీనివాస్, బొడ్డు గణేష్, కొమురయ్య, ఎగొలపు సమ్మయ్య, ఓదేలు, శ్రీనివాస్, కొండా రవీందర్, కడారి సంపత్ తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరాఠలో ఆగని ఈవీఎం వార్

ముంబై, డిసెంబర్ 10 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి అక్కడ అధికార పగ్గాలు చేపట్టడం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ రాష్ట్రంలో ఈవీఎంల చుట్టూనే రాజకీయం నడుస్తోంది. ఈవీఎంలపై ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) నేతలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. దేశంలో ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణను రద్దు చేసి.. బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 288 మంది సభ్యులతో కూడిన మహారాష్ట్ర అసెంబ్లీలో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) కేవలం 10 స్థానాల్లో గెలిచింది.షోలాపూర్ జిల్లాలోని మర్కద్వాడి గ్రామంలో నిర్వహించిన యాంటి ? ఈవీఎం కార్యక్రమంలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరత్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలున్నాయని పేర్కొన్నారు. ఈవీఎంలపై ప్రజలకు నమ్మకం లేదని.. ఎక్కడో ఏదో జరిగిందని ప్రజల మనసులో అనుమానం ఉందన్నారు. అమెరికా, ఇంగ్లండ్ సహా పలు సంపన్న దేశాల్లో బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. మరి భారత్‌లో ఈవీఎంలు ఎందుకని ప్రశ్నించారు. దేశ ప్రజలు కూడా బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారని చెప్పారు. వెంటనే ఎన్నికల విధానాన్ని సంస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ఫిర్యాదులున్నా వాటిని తమకు అందజేయాలని శరద్ పవార్ కోరారు. వాటిని ఎన్నికల కమిషన్, రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపుతామని చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై అనుమానం వ్యక్తంచేస్తూ శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షాలు తమ ఓటమిని అంగీకరించి.. దీనికి కారణమేంటో ఆత్మపరిశీలన చేసుకుంటే మంచిదన్నారు.ఈవీఎంలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే తోసిపుచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈవీఎంలపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ముందుగా ప్రతిపక్షాలు ఎన్నికల్లో తమ ఓటమిని అంగీకరించాలని అన్నారు. ఒకవేళ ఎన్నికల్లో మీరు గెలిస్తే ఈవీఎంలపై ఇలాంటి ఆరోపణలు చేసేవారు కాదన్నారు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

# ఆస్ట్రేలియా, భారత్ మధ్య బాక్సింగ్ డే టెస్టు.. టికెట్లకు ఫుల్ డిమాండ్



బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించగా.. అడిలైడ్ టెస్టులో ఆసీస్ గెలిచింది. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1–1తో సమం అయింది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే ఇరుజట్లకు ఈ సిరీస్ చాలా కీలకం. కాబట్టి, ముమ్ముందు సిరీస్ మరింత హోరాహోరీగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమానుల్లో కూడా మ్యాచ్‌లపై ఆసక్తి పెరిగింది. మెల్‌బోర్న్ వేదికగా డిసెంబరు 26 నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఈ బాక్సింగ్ డే టెస్టు టికెట్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈ స్టేడియం సామర్థ్యం లక్ష కాగా.. మ్యాచ్‌కు ఇంకా 15 రోజుల సమయం ఉన్నప్పటికీ ఇప్పుడే మొదటిరోజు ఆటకు సంబంధించిన టికెట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. తొలి రోజుకు సంబంధించి అందుబాటులో ఉన్న పబ్లిక్ టికెట్లన్నీ అమ్ముడైనట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ఎక్స్ (ట్విటర్)లో వెల్లడించింది.

అడిలైడ్‌లో జరిగిన పింక్ బాల్ టెస్టుకు కూడా అభిమానులు పోటెత్తారు. మూడు రోజుల్లో 1,35,012 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. మొదటి రెండు రోజుల్లో రికార్డు స్థాయిలో (తొలి రోజు 50,186 మంది, రెండో రోజు 51,542 మంది) అభిమానులు స్టేడియానికి వచ్చారు. ఇక, బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో భాగంగా మూడో టెస్టు బ్రిస్బేన్‌లో గబ్బా స్టేడియం వేదికగా జరగనుంది. డిసెంబరు 14న ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.



# బుమ్రా ఎక్కువ వికెట్లు పడగొట్టినా షమినే భారత అత్యుత్తమ బౌలర్'

టీమ్‌ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమి పై వెస్టిండీస్ దిగ్గజ పేసర్ ఆండీ రాబర్ట్స్ ప్రశంసలు కురిపించాడు. షమి భారత అత్యుత్తమ బౌలర్ అని కితాబిచ్చాడు. 'షమి కొంతకాలంగా భారత అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు. అతను జస్‌ప్రీత్ బుమ్రా పడగొట్టినన్ని వికెట్లు సాధించలేకపోవచ్చు. కానీ, షమి దగ్గర అన్ని అస్త్రాలు ఉన్నాయి. మిగిలిన బౌలర్లతో పోలిస్తే అతనిలో నిలకడ ఎక్కువ. షమి బంతిని స్వింగ్, సీమ్ చేస్తాడు. బుమ్రా వలె బంతిపై మంచి నియంత్రణ ఉంది' అని ఆండీ రాబర్ట్స్ పేర్కొన్నాడు.

బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో బుమ్రా తర్వాత ప్రధాన పేసర్‌గా ఉన్న మహ్మద్ సిరాజ్ గురించి కూడా విండీస్ మాజీ పేసర్ మాట్లాడాడు. షమి స్థాయికి సిరాజ్ దరిదాపుల్లో కూడా లేడన్నారు. బ్రిస్బేన్ వేదికగా ఆసీస్‌తో జరిగే మూడో టెస్టులో షమిని ఆడించాలని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. బుమ్రా ఇప్పటివరకు 42 టెస్టుల్లో 185 వికెట్లు పడగొట్టగా.. షమి 64 టెస్టుల్లో 229 వికెట్లు సాధించాడు.

మరోవైపు, షమి అంతర్జాతీయ పునరాగమనంపై అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. గాయం కారణంగా సుదీర్ఘకాలం ఆటకు దూరమై, దేశవాళీలో పునరాగమనం చేసిన షమి మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ముస్తాక్ అలీ టోర్నీలో 34 ఏళ్ల షమి 16 రోజుల వ్యవధిలో 8 మ్యాచ్‌లు ఆడాడు. అయితే షమి ఇంకా టెస్టు మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదన్నది బీసీసీఐ వర్గాల సమాచారం. అతడు ఫిట్‌నెస్ సాధిస్తే ఆసీస్‌తో చివరి రెండు టెస్టుల్లో ఆడించాలని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

# ఆసీస్‌తో మూడో టెస్టు..

## భారత్ తుది జట్టు నుంచి ఆ ఇద్దరు ఔట్: హర్భజన్ సింగ్



ఆస్ట్రేలియా, భారత్ మధ్య డిసెంబరు 14 నుంచి మూడో టెస్టు ప్రారంభంకానుంది. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కోసం భారత్ తుది జట్టులో రెండు మార్పులు జరుగుతాయని టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అంచనా వేశాడు. అదే విధంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంటి మార్పులు చేయకుండా కెప్టెన్ రోహిత్ శర్మ ( ఆరో స్థానంలోనే బ్యాటింగ్‌కు దిగాలని సూచించాడు. అడిలైడ్‌లో జరిగిన పింక్ టెస్టులో కేఎల్ రాహుల్ ు ఓపెనర్‌గా దింపిన రోహిత్ ఆరో స్థానంలో బరిలోకి దిగాడు. కానీ, రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి 9 పరుగులే చేశాడు.

"బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంటి మార్పు ఉండదనుకుంటాను. రోహిత్ శర్మ ఓపెనర్‌గా రావాలని చర్చ జరిగింది. సునీల్ గవాస్కర్ కూడా రోహిత్ ఓపెనింగ్ బరిలోకి దిగాలన్నాడు. కానీ, టీమ్‌మేనేజ్‌మెంట్ అలా ఆలోచించదని నేను భావిస్తున్నాను. పెర్త్ టెస్టులో ఈ బ్యాటింగ్ వర్కౌట్ కావడంతో ఇప్పుడు అదే విధానాన్ని అనుసరించే అవకాశముంది. ఫామ్‌లో లేని రోహిత్‌ను ఓపెనర్‌గా ఎలా పంపుతారు? కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లనే ఓపెనర్లుగా పంపాలి. రోహిత్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయాలి. స్పిన్ విభాగంలో ఒక మార్పు చేస్తారనుకుంటున్నా. వాషింగ్టన్ సుందర్ తిరిగి తుది జట్టులోకి (అశ్విన్ స్థానంలో) రావొచ్చు. తొలి టెస్టులో సుందర్ రెండు వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్‌లోనూ ఫర్వాలేదనిపించాడు. ఫాస్ట్ బౌలింగ్ విషయానికొస్తే.. హర్షిత్ రాణా స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణను తీసుకునే ఛాన్స్ ఉంది. ప్రసిద్ధ్ పొడగరి కావడంతో బౌన్స్ రాబట్టగలడు' అని హర్భజన్ వివరించాడు.

టీమ్‌ఇండియా టెస్టు స్పెషలిస్ట్ ఛెతేశ్వర్ పుజారా కూడా భారత్ తుది జట్టులో ఒక మార్పు జరిగే అవకాశముందన్నాడు. గత మ్యాచ్‌లో అశ్విన్ బ్యాటింగ్ సరిగ్గా చేయకపోవడంతో అతడి స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను తీసుకుంటారని అంచనా వేశాడు. ఒక్క మ్యాచ్‌లో విఫలమైనంత మాత్రాన హర్షిత్ రాణాను పక్కనపెట్టారని అభిప్రాయపడ్డాడు.

# ఆధిక్యం చేజారె 12వ రౌండ్లో గుకేశ్ ఓటమి

## స్కోరు 6-6తో సమం



గుకేశ్

సింగపూర్: ప్రపంచ చదరంగ ఛాంపియన్‌షిప్‌లో ఆధిక్యాన్ని కొనసాగించి.. ఒత్తిడి లేకుండా టైటిల్‌కు చేరువయ్యే సువర్ణావకాశాన్ని భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ చేజార్చుకున్నాడు. 11వ గేమ్‌లో అద్భుత విజయంతో అదరగొట్టిన 18 ఏళ్ల ఈ చెన్నై కుర్రాడు.. సోమవారం 12వ రౌండ్లో 39 ఎత్తుల్లో ఓడిపోయాడు. అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. మరో మూడు గేమ్‌లు మాత్రమే మిగిలి ఉండగా 6–5తో ఆధిక్యంలో నిలిచిన గుకేశ్‌కు టైటిల్ దిశగా మంచి అవకాశం వచ్చింది. మిగిలిన గేమ్‌లు డ్రా చేసుకున్నా అతనికి టైటిల్ దక్కేదే. కానీ ఓ రోజు గడిచేలోపే అతనిపై గెలుపుతో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్ (చైనా) స్కోరును 6–6తో తిరిగి సమం చేశాడు.

ఇంకో రెండు రౌండ్లు మాత్రమే మిగిలి ఉన్న ఈ ప్రపంచ పోరులో మంగళవారం విశ్రాంతి దినం. 12వ గేమ్‌లో 32 ఏళ్ల లిరెన్ తెల్లపావులతో దూకుడు ప్రదర్శించగా.. గుకేశ్ తేలిపోయాడు. గత గేమ్‌ల్లో ఉత్తమంగా ఆడిన అతను.. ఈ రౌండ్లో మాత్రం స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. ఇంగ్లిష్ ఓపెనింగ్‌తో లిరెన్ మొదలెట్టగా.. గుకేశ్ బెనోని డిఫెన్స్‌తో ఆశ్చర్యపరిచాడు. కానీ మిడిల్ గేమ్‌లో గుకేశ్ ఎదురు దాడి చేయలేకపోయాడు. లిరెన్ మాత్రం పక్కా ప్రణాళికతో ఒక్కో ఎత్తు వేస్తూ ఉచ్చు బిగించాడు. 15 ఎత్తులు ముగిసే సరికి బోర్డుపై లిరెన్ పటిష్ఠ స్థితిలో నిలిచాడు. 17, 22వ ఎత్తుల్లో గుకేశ్ పొరపాట్ల కారణంగా లిరెన్‌కు మరింత ప్రయోజనం దక్కింది. ఏనుగును త్యాగం చేసిన లిరెన్ అన్ని వైపుల నుంచి గుకేశ్‌ను కట్టడి చేశాడు. దీంతో ఈ యువ ఛాలెంజర్ ఓటమిని ఒప్పుకోకతప్పలేదు.

"ఈ ఛాంపియన్‌షిప్ రెండో అర్ధభాగంలో ఇతర గేమ్‌ల్లోనూ నాకు విజయావకాశాలు వచ్చాయి. కానీ ఇది మాత్రం పేలవ గేమ్. దీని నుంచి ఎక్కువగా రాబట్టలేకపోయా. కొన్నిసార్లు ఇలా జరుగుతుంది. కానీ తొలి అర్ధభాగం కంటే ఇప్పుడు మేం ఇద్దరం బాగా ఆడుతున్నామనే అనుకుంటున్నా. 6–6 అనేది మంచి ఫలితమే. కానీ ఆదివారం ఆధిక్యంలో నిలిచిన నేను ఈ గేమ్ ఓడిపోయినందుకు కాస్త నిరాశ కలుగుతోంది. కానీ ఇప్పటికీ స్కోరు సమంగానే ఉంది. ఇంకా రెండు గేమ్‌లున్నాయి"

# టెస్టు క్రికెట్.. ఆ సమయం ఆసన్నమైంది: మైఖేల్ వాన్



ఒకప్పుడు టెస్టు మ్యాచ్‌లు రోజులపాటు జరిగేవి. చివరి కూడా ఫలితం తేలేవి కావు. దీంతో చాలా మ్యాచ్‌లు డ్రాగా ముగిసేవి. కానీ, గత కొన్నేళ్లుగా పరిస్థితి మారింది. దాదాపు అన్ని జట్లు డ్రా కోసం కాకుండా ఫలితం తేలడం కోసమే తమ ఆటతీరును మార్చుకున్నాయి. గత 50 టెస్టుల్లో మూడు టెస్టులు మాత్రమే డ్రా అయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ 50 టెస్టుల్లో మూడింట రెండొంతు మ్యాచ్‌లు నాలుగో రోజు లేదా అంతకంటే ముందే ముగిశాయి. బోర్డర్–గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో భాగంగా ఆసీస్, భారత్ ) మధ్య జరిగిన తొలి టెస్టు నాలుగో రోజు ముగిసింది. అడిలైడ్‌లో జరిగిన పింక్ టెస్టు ఫలితం మూడ్రోజుల్లోనే తేలింది. ఈ నేపథ్యంలో టెస్టు క్రికెట్‌ను ఐదు రోజులు కాకుండా నాలుగు రోజుల ఆటగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ ( అభిప్రాయపడ్డాడు.

'దూకుడుగా ఆడుతూ అద్భుతమైన వినోదాన్ని అందించే ఆటగాళ్లు ఇప్పుడు చాలామంది ఉన్నారు. మ్యాచ్ గురువారం మొదలై ఆదివారం పూర్తయితే బాగుంటుంది. టెస్టు మ్యాచ్‌లను నాలుగు రోజులకు షెడ్యూల్ చేస్తే మంచిది. ఇలా చేస్తే మ్యాచ్ గురువారం మొదలై ఆదివారం ముగుస్తుందని అందరికి సులభంగా అర్థమవుతుంది. నిజాయితీగా చెప్పాలంటే ఆటగాళ్ల దృక్పథంలో కూడా మార్పు వచ్చింది. డబ్బు సంపాదించడం కోసం వారు వివిధ లీగ్‌ల్లో పాల్గొంటున్నారు. నేను ఆడినట్లు లేదా 1980, 90ల్లో కొన్ని జట్లు ఆడిన విధంగా వారు ఆడరు. ప్రస్తుత క్రికెటర్లు దూకుడుగా ఆడుతూ వీలైనంత తొందరగా విజయం సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. వేగంగా ఆడుతూ ప్రత్యర్థిని ఒత్తిడికి గురిచేస్తున్నారు. కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా అన్ని క్రికెట్ బోర్డులు టెస్టులను ఐదు రోజులు నుంచి నాలుగు రోజులకు తగ్గించడానికి సమయం ఆసన్నమైందా? లేదా అనే అంశంపై దృష్టిసారించాలి' అని మైఖేల్ వాన్ వివరించాడు.

# అస్సలు తగ్గొద్దు.. భారత ఆటగాళ్లకు రవిశాస్త్రి సూచన

ప్రత్యర్థులు మనపై ఎంత తీవ్రంగా స్పందిస్తే.. అదే స్థాయిలో సమాధానం చెప్పాలని మాజీ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డారు. ఆయన ఓ వ్యాసంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో సిరాజ్–ట్రావిస్ హెడ్ మధ్య తలెత్తిన ఉద్రిక్త పరిస్థితిపై రవిశాస్త్రి స్పందించారు. వారిద్దరూ ఈ వివాదాన్ని ఎలా డీల్ చేయాలో పరిపక్వత ఉన్న ఆటగాళ్లేనని అభిప్రాయపడ్డారు. ఆ వివాదం ఇప్పటికే చాలా వరకు అది సద్దుమణిగిందని పేర్కొన్నారు.

"ఒక సీమర్ వేసిన బంతిని ఎవరైనా సిక్స్ కొడితే.. సహజంగా ఆ బౌలర్ నుంచి దూకుడు ప్రవర్తన ఉంటుంది. సిరాజ్ కొంచెం సేపు భావోద్వేగాలపై నియంత్రణ కోల్పోయాడు. అది ఫాస్ట్‌బౌలర్ టెంపర్‌మెంట్. వారు అలానే ఉండాలని మీరూ కోరుకుంటారు. నేను కోచ్‌గా ఉన్నప్పుడు ఆసీస్ సిరీస్‌లో నా ఆటగాళ్లకు ఎప్పుడూ ఒక్కటే చెబుతా.. మీకు ఎలాంటి స్పందన వచ్చిందో.. మీరు అలానే ప్రతిస్పందించండి. అస్సలు వెనక్కి తగ్గొద్దు" అని సూచిస్తాను. హెడ్‌తో వివాదం జరిగిన వేళ చాలా మంది సిరాజ్‌ను కొంచెం తగ్గాలని సూచించారు. కానీ, రవిశాస్త్రి మాత్రం టీమ్ ఇండియా ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకూడదన్నారు.

రవిశాస్త్రి కోచ్‌గా ఉన్నప్పుడు 2018–19, 2020–21లో టీమ్ ఇండియా ఆస్ట్రేలియాలో సిరీస్ విజయాలను చవిచూసింది. కోహ్లీ, పంత్‌లు ఆ సిరీస్‌ల్లో చాలా దూకుడుగా ఆసీస్ జట్టుతో తలపడ్డారు. ఈ విషయాన్ని కూడా రవిశాస్త్రి గుర్తు చేశారు. "వెనక్కి తగ్గకూడదు అన్నది జట్టు ఫిలాసఫీగా మారిపోయింది.

# అల్లు అర్జున్ ప్రతిభకు నేను అభిమానిని..
## బన్నీని ప్రశంసించిన అమితాబ్





అల్లు అర్జున్‌పై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ ప్రశంసలు కురిపించారు. బన్నీ వర్క్‌కు తాను అభిమానినని పేర్కొన్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పుష్ప: ది రూల్' 2). తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణను సొంతం చేసుకుంటోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ సినిమా ప్రచారంలో భాగంగా అల్లు అర్జున్ అన్ని ప్రముఖ నగరాల్లో ఈవెంట్‌లు నిర్వహించిన సంగతి తెలిసిందే.

ముంబయిలో ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బన్నీ మాట్లాడుతూ.. అమితాబ్ అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో స్టార్‌గా ఉన్నారని.. ఎంతోమంది నటీనటులకు ఆయన స్ఫూర్తి అని చెప్పారు. అమితాబ్ సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను ముందుకువెళ్తున్నట్లు చెప్పారు. తాజాగా ఈ వీడియోను అమితాబ్ షేర్ చేశారు.

'కృతజ్ఞతలు అల్లు అర్జున్. మీరు నా అర్హతకు మించి ప్రశంసించారు. నిజం చెప్పాలంటే నేను నీ ప్రతిభకు, నీ పనితీరుకు పెద్ద అభిమానిని. నువ్వు ఇలానే ఎంతోమందికి స్ఫూర్తినిస్తూ ఉండాలి. ఇలాంటి హిట్‌లు ఎన్నో అందుకోవాలని కోరుకుంటున్నా. శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు అల్లు అర్జున్ స్పందించారు. 'మీరు మా సూపర్ హీరో. మీ నుంచి ఇలాంటి ప్రశంసలు నమ్మలేకపోతున్నా. నాపై మీకున్న ప్రేమకు ధన్యవాదాలు' అని రిప్లై పెట్టారు.

# నేను విలన్‌గా ఉండాలనుకోవట్లేదు

"జీవితంలో మొండిగా ఉండకపోతే.. పరిస్థితులు ప్రతిక్షణం మిమ్మల్ని సవాలు చేస్తాయు''ని అంటున్నారు బాలీవుడ్ కథానాయకుడు మనోజ్ బాజ్‌పేయి . 'సత్య', 'భోంస్లే', గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్' లాంటి వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించారు. మరికొద్ది రోజుల్లో 'డిస్పాచ్' సినిమాతో పాత్రికేయుడిగా తెరపైకి రాబోతున్నారీయన. ఈ సందర్భంగా నటుడిగా తన కెరీర్‌ను ప్రారంభించిన రోజుల్ని, ఎంచుకునే పాత్రల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు.




ఓ రైతు కొడుకే ఈ మనోజ్..

''బీహార్‌లోని ఓ మారుమూల గ్రామానికి చెందిన ఒక రైతు కొడుకు.. ఈరోజు చిత్రపరిశ్రమలో గొప్ప స్థాయిలో ఉన్నాడంటే నమ్ముతారా ఎవరైనా? నా లక్ష్యాలను నెరవేర్చడానికి ఆదాయం లేని ఓ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని నేను. నాలాగే ఎంతో మంది కోరికల్ని, ఆశయాలను సాధించలేక వెనకపడిపోయారు. కానీ మనం కన్న కలల్ని ఎందుకు నిజం చేసుకోకూడదు. మీరు తెలివిగా, మొండిగా, ధైర్యంగా ఉండాలి. నా లక్ష్యాల విషయంలో నేను ఎప్పుడూ మొండిగానే ఉన్నా ( ఒకవేళ అలా లేకపోతే పరిస్థితులు మిమ్మల్ని ప్రతి క్షణం సవాలు చేస్తాయి. ".

ఆ జోన్ నుంచి బయటకొస్తేనే ప్రపంచం విలువ తెలిసేది

"నాకు తెలిసి చిత్రపరిశ్రమలో అప్పటి వరకు బీహార్ నుంచి వచ్చి విజయవంతంగా రాణిస్తున్న ఏకైక నటుడు శత్రుఘ్న సిన్హా. ఆయన అనంతరం బీహార్‌కు చెందిన ఓ పల్లెటూరి అబ్బాయి స్టార్ హీరోగా ఎదగడం ఇదే మొదటి సారి కావచ్చు. జీవితంలో మనం కోరుకున్నది ఎందుకు చేయలేకపోతున్నాం. అప్పట్లో చాలా మంది యువకులకు కంఫర్ట్ జోన్ నుంచి బయటికి వచ్చి పోరాడేంత ధైర్యం లేదు. కానీ ఆ జోన్ నుంచి వస్తేనే ప్రపంచం గురించి తెలుస్తుంది".

ఆ పాత్రలకు ఫుల్‌స్టాప్ పెట్టాలనుకున్నా

"నా కెరీర్‌ను మలుపు తిప్పిన 'సత్య' సినిమాలో భికూ మాత్రే పాత్ర నాకు ఎన్నో ప్రశంసల్ని తెచ్చిపెట్టింది. ఈ సినిమా తర్వాత నాకు అవకాశాలు వరుస కట్టాయి. కానీ వచ్చిన అవకాశాలన్నీ ప్రతినాయకుడి తరహాలోనివే. అందుకే ఈ మూస ధోరణిలో పాత్రల్ని ఎంచుకోవడానికి ఫుల్‌స్టాప్ పెట్టాలనుకున్నా (%ఝఅశీయ దీఝయజూఝఎవవ ఝతీవవతీ%). చాలా మంది దర్శకనిర్మాతలు నేను ఈ పాత్రల్లో నటించడానికి నిరాకరిస్తే డబ్బును ఆఫర్ చేశారు. కానీ చిత్రపరిశ్రమలో నేను విలన్‌గా ఉండాలనుకోవట్లేదు. ఒకవేళ డబ్బుకు ఆశపడి ఆరోజు నేను నటించడానికి అంగీకరిస్తే ఆ పాత్రల నుంచి ఎప్పటికీ బయటికి రాకపోయేవాణ్ని".

'సత్య'లో అవకాశం ఇలా..

''చిత్రపరిశ్రమకు నన్ను కొత్తగా పరిచయం చేసిన చిత్రం 'సత్య' కానీ ఈ సినిమా ఆడిషన్‌ను నేను ఇప్పటికీ మర్చిపోలేను. నేను ఓసారి రామ్‌గోపాల్ వర్మ (%=ఝఎ +శీజూఝశ్రీ ఝతీఝ%) సినిమా 'దౌడ్' ఆడిషన్‌కు వెళ్లా. అక్కడ ఆయనకు 'బాండిట్ క్వీన్'లో మాన్‌సింగ్ పాత్రను నేను పోషించానని తెలియగానే.. 'నీ గురించి తెలుసుకోవాలని నాలుగేళ్లుగా ప్రయత్నిస్తున్నా. నీతో సినిమా తీయాలని అనుకుంటున్నా" అన్నారు. అలా వచ్చిన అవకాశమే ఈ 'సత్య'లోని భికూ మాత్రే పాత్ర".


# అల్లు అర్జున్ ప్రతిభకు నేను అభిమానిని..
## బన్నీని ప్రశంసించిన అమితాబ్

అల్లు అర్జున్‌పై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ ప్రశంసలు కురిపించారు. బన్నీ వర్క్‌కు తాను అభిమానినని పేర్కొన్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పుష్ప: ది రూల్' (. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణను సొంతం చేసుకుంటోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ సినిమా ప్రచారంలో భాగంగా అల్లు అర్జున్ ( అన్ని ప్రముఖ నగరాల్లో ఈవెంట్‌లు నిర్వహించిన సంగతి తెలిసిందే.

ముంబయిలో ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బన్నీ మాట్లాడుతూ.. అమితాబ్ అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో స్టార్‌గా ఉన్నారని.. ఎంతోమంది నటీనటులకు ఆయన స్ఫూర్తి అని చెప్పారు. అమితాబ్ సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను ముందుకువెళ్తున్నట్లు చెప్పారు. తాజాగా ఈ వీడియోను అమితాబ్ షేర్ చేశారు.

'కృతజ్ఞతలు అల్లు అర్జున్. మీరు నా అర్హతకు మించి ప్రశంసించారు. నిజం చెప్పాలంటే నేను నీ ప్రతిభకు, నీ పనితీరుకు పెద్ద అభిమానిని. నువ్వు ఇలానే ఎంతోమందికి స్ఫూర్తినిస్తూ ఉండాలి. ఇలాంటి హిట్‌లు ఎన్నో అందుకోవాలని కోరుకుంటున్నా.




# ఫోన్ నంబర్ వివాదం..
## 'అమరన్' టీమ్ ఏం చేసిందంటే..?

మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవితాన్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కిన చిత్రం 'అమరన్' (. ఈ సినిమాలో చూపించిన ఫోన్ నంబర్ విషయంలో వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా చిత్రబృందం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివాదానికి కారణమైన నంబర్‌ను బ్లర్ చేసింది.

'హే మిన్నలే' పాటలో హీరోయిన్ ఓ కాగితంపై తన ఫోన్ నంబర్ రాసి హీరోకు ఇస్తుంది. సినిమా విడుదలయ్యాక సాయిపల్లవి ఫోన్ నంబర్ అదేనని భావించిన పలువురు అభిమానులు ఫోన్ కాల్స్ చేయడం మొదలుపెట్టారు. సినిమాలో చూపించిన నంబర్ తనదేనని, గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాల వల్ల వ్యక్తిగత ప్రశాంతత లేకుండాపోయిందని చెన్నైకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి విఘ్నేశన్ పేర్కొన్నాడు. దాదాపు నాలుగు వేల కాల్స్ తనకు వచ్చాయన్నాడు. ఈమేరకు రూ.1.1 కోటి పరిహారం కోరుతూ టీమ్‌కు లీగల్ నోటీసులు పంపించాడు. అయినప్పటికీ టీమ్ నుంచి స్పందన లేకపోవడంతో ఇటీవల అతడు మద్రాస్ హైకోర్టులో దావా వేశాడు. ఈక్రమంలోనే తాజాగా టీమ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఓటీటీ వేదికగా అందుబాటులో ఉన్న ఈ సినిమాలోని ఆ నంబర్‌ను కాస్త బ్లర్ చేసింది. అంతేకాకుండా యూట్యూబ్‌లో ఈ పాట వీడియోలో నంబర్‌ను పూర్తిగా బ్లర్ చేసింది.

నటుడు శివ కార్తికేయన్ , నటి సాయిపల్లవి ( జంటగా నటించిన చిత్రం 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. ముకుంద్ వరదరాజన్‌గా (శివ కార్తికేయన్), ఇందు రెబెకా వర్ఘీస్‌గా (సాయిపల్లవి) నటించారు. దీపావళి కానుకగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఇందు పాత్రలో సాయిపల్లవి చక్కగా ఒదిగిపోయారని సినీ ప్రముఖులు సైతం ప్రశంసల వర్షం కురిపించారు. క్లైమాక్స్‌లో తన యాక్టింగ్‌తో కన్నీళ్లు పెట్టించారన్నారు. కమల్‌హాసన్ నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం ఇది 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

# రెండో సంతానం.. అభిషేక్ ఏమన్నారంటే..?

%ముంబయి: నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న సెలబ్రిటీ టాక్ షో 'కేస్ తో బనతా హై'. తాజాగా ఈ కార్యక్రమంలో నటుడు అభిషేక్ బచ్చన్ పాల్గొన్నారు. ఇందులో ఆయనకు రెండో సంతానం గురించి ప్రశ్న ఎదురైంది. "ఆరాధ్య తర్వాత ఏమిటి?" అని రితేశ్ ప్రశ్నించగా అభిషేక్ నవ్వులు పూయించారు. "రితేశ్ పెద్దవాళ్లను గౌరవించాలి. నేను నీకంటే పెద్దవాడిని" అని ఇలాంటి ప్రశ్నలు పబ్లిక్‌గా అడగటం కరెక్ట్ కాదు అన్నట్లు బదులిచ్చారు. అమితాబ్ బచ్చన్, అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య, ఆరాధ్య.. ఇలా పేరులో మొదటి అక్షరం %ూ% అనేది తమ కుటుంబంలో ఒక సంప్రదాయంగా మారిందన్నారు.



2007లో అభిషేక్ - ఐశ్వర్యల వివాహం జరిగింది. వీరికి ఆరాధ్య అనే కుమార్తె ఉంది. ఐశ్వర్య వల్లే తాను వర్క్ లైఫ్‌పై ఫోకస్ పెట్టగలుగుతున్నానని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ చెప్పారు. ఆమె ఇంట్లోనే ఉండి కుమార్తె యోగక్షేమాలు చూసుకుంటుందని.. అందువల్లే తాను వర్క్‌పై ఫోకస్ చేయగలుగుతున్నానని అన్నారు. అందుకు ఆమెకు థాంక్యూ కూడా చెప్పారు. గత కొంతకాలంగా ఈ దంపతుల గురించి వరుస కథనాలు ప్రచురితమవుతున్నాయి. వాటికి ఫుల్‌స్టాప్ చెబుతూ రెండు రోజుల క్రితం వీరిద్దరూ ఒక ఫంక్షన్‌లో కలిసి పాల్గొన్నారు.

వారిపై అమితాబ్ మరోసారి అసహనం

తన కుమారుడు అభిషేక్ బచ్చన్, ఐశ్వర్యరాయ్ గురించి పలు కథనాలు చక్కర్లు కొడుతోన్న సమయంలో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ అసత్య ప్రచారాలు చేసేవారిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. "బుద్ధి లేని వారు లేదా మిడిమిడి జ్ఞానంతో ఉన్నవారికి ఈ ప్రపంచంలో కొదవే లేదు. తమ వ్యక్తిగత జీవితాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ఎదుటివారి గురించి ప్రతిరోజు ఏదోఒక అసత్య ప్రచారం చేస్తూనే ఉంటారు. ముద్రిస్తూనే ఉంటారు" అని పేర్కొన్నారు. అమితాబ్ ఈవిధంగా అసహనం వ్యక్తంచేయడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలోనూ ఆయన బ్లాగ్ వేదికగా అసంతృప్తి వ్యక్తం చేశారు. "నా కుటుంబం గురించి అరుదుగా మాట్లాడుతుంటా. ఎందుకంటే అది నా సామ్రాజ్యం. దాని గోప్యత్వను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది. అసత్య ప్రచారాలు ఎప్పటికీ అలాగే ఉంటాయి. పూర్తి సమాచారం తెలుసుకోకుండా అవాస్తవాలను మాత్రమే ప్రచారం చేస్తుంటారు. ఏదైనా విషయం గురించి మాట్లాడేటప్పుడు దాని గురించి పూర్తిగా తెలుసుకోవాల్సి ఉంటుంది. అది నిజమైన వృత్తి ధర్మం" అని అన్నారు.

# లాంటి ప్రేమ మరొకటి లేదు: సమంత

హైదరాబాద్: ఇన్‌స్టాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు నటి సమంత ఆ ప్లాట్‌ఫామ్ వేదికగా తన జీవితానికి సంబంధించిన పలు విషయాలను ఆమె తరచూ షేర్ చేసుకుంటారు. ప్రేమను ఉద్దేశించి తాజాగా ఆమె పెట్టిన పోస్టు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. తన పెంపుడు శునకం సాషాతో దిగిన ఓ ఫొటోని షేర్ చేశారు. "సాషా చూపించే ప్రేమ మాదిరిగా మరొక ప్రేమ లేదు" అని క్యాప్షన్ జత చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

ఎన్నో సవాళ్లు.. మరెన్నో పాఠాలు:ఈ ఏడాది ఎలా గడిచిందో తెలియజేస్తూ ఒక సందేశాత్మక పోస్ట్‌ను ఇటీవల ఆమె పంచుకున్నారు. ఎన్నో సవాళ్లు.. వాటినుంచి విలువైన పాఠాలు నేర్చుకున్నానన్నారు. "ఈ ఏడాది ముగింపునకు వస్తోన్న సమయంలో.. ఇప్పటివరకూ జరిగిన ప్రయాణంలో ఎదుర్కొన్న ఒడుదొడుకులు తెలుసుకుందాం.

# 'అర్ధరాత్రులు మీటింగ్'.. జెప్టోలో పని పరిస్థితులపై పోస్ట్ వైరల్.. స్పందించిన సీఈఓ




జెప్టోలో పని పరిస్థితులపై సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్ట్ ప్రముఖ క్విక్ కామర్స్ జెప్టోలో పని పరిస్థితులపై సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఓ పోస్ట్ చర్చనీయాంశమైంది. అర్ధరాత్రులు మీటింగ్‌లు పెడతారని, వారానికి సగటున 10 మంది అక్కడ ఉద్యోగం వీడుతుంటారనేది ఆ పోస్ట్ సారాంశం. ఈ పోస్ట్ వైరల్‌గా మారడంతో జెప్టో సీఈఓ ఆదిత్ పలిచా ఎక్స్ వేదికగా స్పందించారు. తాము వర్క్, లైఫ్ బ్యాలెన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామంటూ పేర్కొన్నారు.జెప్టోలో దారుణమైన పని పరిస్థితులు అంటూ రెడిట్ యూజర్ ఒకరు సుదీర్ఘ పోస్ట్ రాసుకొచ్చారు. జెప్టోలో తాను ఏడాది పాటు పనిచేశానని అందులో పేర్కొన్నాడు. అక్కడి పని విధానంతో పాటు వ్యాపార విధానాలనూ తన పోస్ట్‌లో ప్రస్తావించాడు. కంపెనీ సీఈఓ ఆదిత్ పలిచా ఉదయం ఆలస్యంగా లేస్తాడని, అందుకే మధ్యాహ్నం 2 గంటల తర్వాతే పని ప్రారంభిస్తాడని ఆ వ్యక్తి ఆరోపించాడు. అర్ధరాత్రులు 2 గంటలకు మీటింగ్‌లు పెడుతుంటాడని, ఏ మీటింగ్ కూడా సకాలంలో జరగవని, కొన్నిసార్లు వాయిదా కూడా పడుతుంటాయని పేర్కొన్నాడు.డెబిట్ కార్డుల్లో ఎస్‌బీఐ.. క్రెడిట్ కార్డుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్!

జెప్టోలో యువకుల్నే ఉద్యోగాల్లో చేర్చుకుంటూ ఉంటారని తెలిపాడు. పెద్దవాళ్లు అలాంటి ప్రదేశాల్లో పని చేయలేరని పేర్కొన్నాడు. జెప్టోలో రోజుకు 14 గంటలు పని చేయించుకుంటారని ఆరోపించాడు. రూ.30వేలు పైబడి ధర కలిగిన స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నవారికి అధికంగా ఛార్జ్ చేస్తుంటారని, ఈవిషయంలో కంపెనీపై అనేక ఫిర్యాదులు కూడా ఉన్నాయని పేర్కొన్నాడు. అవేవీ బయటకు రాకుండా కంపెనీ మసిపూసి మారేడుకాయ చేస్తుంటుందని తెలిపాడు. ఇంత దారుణమైన పరిస్థితుల్లోనూ కొందరు అక్కడే కొనసాగడానికీ ఓ కారణం ఉందన్నాడు. త్వరలో ఐపీఓకు వస్తే సొమ్ము చేసుకోవచ్చన్నది వారి ఆలోచనగా పేర్కొన్నాడు.ఈ పోస్ట్ వైరల్‌గా మారడంతో ఆదిత్ పలిచా ఎక్స్ వేదికగా బుధవారం స్పందించాడు. వైరల్ పోస్ట్‌ను ప్రస్తావించకుండా.. తాను వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు వ్యతిరేకం కానని, తన పోటీదారులకు కూడా తాను ఈ విషయాన్ని సూచిస్తుంటానని చెప్పాడు. భారత సంతతికి చెందిన ఓ స్టార్టప్ సీఈఓ దక్ష్ గుప్తా ఇచ్చిన ఇంటర్వ్యూలోని అంశాన్ని తాను ఇక్కడ ప్రస్తావించినట్లు పేర్కొన్నాడు. ఎ

# బ్యాంకు ఖాతాకు నలుగురు నామినీలు

దిలీ: బ్యాంకు ఖాతా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇకపై నలుగురు వరకు నామినీలను ఎంపిక చేసుకోవచ్చు. ఇందుకు అనుమతినిచ్చేలా బ్యాంకింగ్ చట్టం (సవరణ) బిల్లు- 2024కు మంగళవారం లోక్ సభ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఒక్కరిని మాత్రమే నామినీగా ఎంపిక చేసుకునే వీలు బ్యాంక్ ఖాతాదార్లకు ఉంది. ఈ బిల్లు ప్రకారం..అన్‌క్లెయిమ్డ్ డివిడెండ్లు, షేర్లు, బాండ్లపై వడ్డీ, ఉపసంహరణ నిధులను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు బదిలీ చేయాలని నిర్ణయించారు. సహకార బ్యాంకుల డైరెక్టర్ల (ఛైర్మన్, పూర్తి కాల డైరెక్టరు మినహా) పదవీ కాలాన్ని 8 ఏళ్ల నుంచి పదేళ్లకు పెంచుతున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే.. రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టరు, సభ్యుడిగా ఉండేందుకు అనుమతి లభిస్తుంది. చట్టబద్ధ ఆడిటర్ల పారితోషికం నిర్ణయంలో బ్యాంకులకు మరింత స్వేచ్ఛ ఇవ్వనున్నారు.నియంత్రణ నిబంధనల పాటింపుపై బ్యాంకులు నివేదిక సమర్పించే రోజులను రెండో, నాలుగో శుక్రవారం నుంచి ప్రతినెలా 15వ తేదీ, నెలలో చివరి రోజుకు మార్చనున్నారు డైరెక్టర్‌షిప్స్‌కు సంబంధించి సబ్‌స్టాన్షియల్ ఇంట్రస్ట్ పరిమితిని ప్రస్తుత రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచుతారు. రూ.5 లక్షల పరిమితిని 6 దశాబ్దాల కిందట నిర్ణయించడం గమనార్హం.




దేశంలో బ్యాంక్ శాఖలు 16.55 లక్షలు: 'ప్రభుత్వ రంగ బ్యాంకులు సురక్షితంగా, స్థిరత్వంతో, పటిష్ఠంగా ఉన్నాయి. కొన్నేళ్లుగా అద్భుత పనితీరు కనబరుస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.85,520 కోట్ల లాభాన్ని ఆర్జించాయి. వాణిజ్య బ్యాంకుల మొత్తం శాఖల సంఖ్య ఏడాది కాలంలో 3,792 పెరిగి ఈ ఏడాది సెప్టెంబరు చివరకు 16,55,001కు చేరాయి. ఇందులో 85,116 శాఖలు ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందినవి. దేశ వృద్ధికి బ్యాంకింగ్ వ్యవస్థ ఎంతో కీలకం.

# టర్మ్ బీమా ఇవన్నీ చూశాకే..



కుటుంబంలో ఆర్జించే పెద్ద దిక్కును కోల్పోతే, ఆ వ్యక్తిపై ఆధారపడిన వారికి ఒక్కసారిగా ఏం చేయాలో తోచదు. ఇలాంటప్పుడే జీవిత బీమా ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది. తక్కువ ప్రీమియంతో అధిక రక్షణ కల్పించే టర్మ్ పాలసీ తీసుకున్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. బీమా ప్రయోజనంతో పాటు, పన్ను ఆదా కోసమూ టర్మ్ పాలసీలను చాలామంది తీసుకుంటున్నారు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు వీటిలో చాలా రకాలే వచ్చాయి. దేన్ని ఎంచుకున్నా.. చూడాల్సిన మొదటి విషయం ఆ పాలసీ కుటుంబానికి ఎంత మేరకు ధీమానిస్తుందనేది. టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన కొన్ని విషయాలను పరిశీలిస్తే..అర్థం చేసుకోండి..చాలామంది టర్మ్ పాలసీని అపార్థం చేసుకుంటారు. తాము బతికి ఉంటే ప్రీమియం వెనక్కి రాదని అనుకుంటారు. కానీ, అధిక మొత్తంలో రక్షణ ఇస్తూ, తక్కువ ప్రీమియం వసూలు చేస్తుంది ఇది. ఇందులో పెట్టుబడికి అవకాశం లేదు కాబట్టి, సంప్రదాయ పాలసీల్లాగా ప్రీమియం వెనక్కి రాదు. ఈ విషయాన్ని సరిగా అర్థం చేసుకుంటే చాలు. ఊహించని సంఘటనల వల్ల ఆర్జించే వ్యక్తి దూరమైనప్పుడు, ఆ ఆర్థిక లోటు అతనిపై ఆధారపడిన వారికి కనిపించకూడదు. ఇలా ఆలోచించి, టర్మ్ పాలసీని ఎంచుకోవాలి.

ఎంత మేరకు?టర్మ్ పాలసీని ఎంత మొత్తానికి తీసుకోవాలని చాలామంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. మీ ప్రస్తుత ఆదాయం, భవిష్యత్తులో మీరు సంపాదించబోయే మొత్తం ఆధారంగా దీన్ని నిర్ణయించుకోవాలి. మీ ప్రస్తుత నికర ఆదాయంలో నుంచి దాదాపు 10 నుంచి 20 రెట్ల వరకూ ఈ పాలసీ ద్వారా బీమా తీసుకోవాలి. కనీసం 200 నెలల వేతనానికి సమానమైన మొత్తానికి తక్కువ కాకుండా దీని విలువ ఉండాలి. క్లెయిముల చరిత్ర చూడండిపాలసీని తీసుకునేందుకు బీమా సంస్థను ఎంచుకునే విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. క్లెయిముల చెల్లింపుల చరిత్రను పరిశీలించడం మర్చిపోవద్దు. క్లెయిముల చెల్లింపుల నిష్పత్తి బీమా సంస్థ విశ్వసనీయతను చెబుతుంది. దీనికోసం ఐఆర్‌డీఏఐ వెబ్‌సైటును చూడొచ్చు.

రైడర్లు పరిశీలించండిరక్షణకే పరిమితమయ్యే టర్మ్ పాలసీకి అనుబంధంగా క్రిటికల్ ఇల్‌నెస్, డిజేబిలిటీ కవర్‌లాంటి రైడర్లను జోడించుకునేందుకు అవకాశం ఉంది. వీటికి అదనంగా కొంత ప్రీమియం ఉంటుంది. టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు అవసరం మేరకు వీటినీ ఎంచుకోవచ్చు. దీనివల్ల ఆర్థిక భరోసా పెరుగుతుంది.అన్ని వివరాలూ చెప్పండి..పాలసీని తీసుకునేటప్పుడు దరఖాస్తు పత్రంలో అన్ని వివరాలనూ స్పష్టంగా తెలియజేయండి. ముఖ్యంగా ఆహార అలవాట్లు, ఆరోగ్య, ఆర్థిక వివరాల్లో ఎలాంటి తప్పులూ ఉండకూడదు. బీమా ఒప్పందంలో ఇరు పక్షాలూ పూర్తి పారదర్శకంగా ఉండాలి. నిజాలను దాచిపెడితే.. క్లెయిము సందర్భంలో ఇబ్బందులు రావచ్చు. కాబట్టి, బీమా సంస్థ అడిగిన సమాచారాన్ని మొత్తం తెలియజేయండి. అవసరమైతే ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకూ సిద్ధంగా ఉండండి.

ప్రీమియం వెనక్కి ఇచ్చేలా..టర్మ్ పాలసీలకు చెల్లించిన ప్రీమియం వెనక్కి రాదు. పాలసీదారుడు మరణించినప్పుడు పరిహారం మాత్రమే ఇస్తుంది. దీనికి భిన్నంగా ఇప్పుడు ప్రీమియాన్ని వెనక్కి ఇచ్చే పాలసీలూ అందుబాటులోకి వచ్చాయి. వీటికి ప్రీమియం కాస్త అధికంగా ఉంటుంది.

# డెబిట్ కార్డుల్లో ఎస్‌బీఐ.. క్రెడిట్ కార్డుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్




దేశీయంగా డెబిట్‌కార్డుల మార్కెట్ వాటాలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) అగ్రస్థానంలో ఉండగా, క్రెడిట్‌కార్డుల్లో ప్రైవేట్‌రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అగ్రగామిగా ఉంది. ఎటువంటి హామీ లేని రుణాల మంజూరులో అప్రమత్తంగా ఉండాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరికల నేపథ్యంలో, ఏడాది క్రితంతో పోలిస్తే ఈ ఏడాది అక్టోబరులో కొత్త క్రెడిట్‌కార్డుల జారీ 45% తగ్గిందని పరిశోధనా నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# క్రెడిట్ కార్డులు..సీనియర్ సిటిజన్లకు ఎలా ఉపయోగపడతాయి?



భారత్‌లోని అనేక క్రెడిట్ కార్డులు ఆకర్షణీయమైన రివార్డు ప్రోగ్రామ్‌లు, కొనుగోళ్లపై క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలను అందిస్తాయి. పండుగలు/ఆఫర్ల సమయంలో కొనుగోళ్లపై రివార్డులు, తగ్గింపులను పొందొచ్చు. కిరాణా, యుటిలిటీ బిల్లులు వంటి రోజువారి ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులను సీనియర్ సిటిజన్లు ఉపయోగించుకోవచ్చు. గతంలో, సాధారణంగా వివిధ ఆర్థిక ఉత్పత్తులు..సాంకేతికతను బాగా అర్థం చేసుకునే యువకుల కోసం ఉద్దేశించిబడి ఉండేవి. అయితే, ఈ రోజుల్లో సీనియర్లు కూడా వివిధ ఆర్థిక ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగించడం ప్రారంభించారు. అన్ని వయసుల వారు క్రెడిట్ కార్డులను స్వీకరించడం ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. చాలా మంది సీనియర్ సిటిజన్లు క్రెడిట్ కార్డులతో వారి అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేస్తున్నారు. క్రెడిట్ కార్డులు..భద్రతతో పాటు, సీనియర్లు ఎప్పుడైనా నగదును యాక్సెస్ చేయడానికి అనుమతిస్తాయి. మెరుగైన క్రెడిట్ చరిత్ర నిర్మించడంలోనూ సహాయపడతాయి. తాత్కాలిక ఖర్చులుమార్కెట్‌లో అందుబాటులో ఉన్న చాలా క్రెడిట్ కార్డులు వడ్డీ రహిత క్రెడిట్ వ్యవధిని గరిష్ఠంగా 50 రోజుల వరకు అనుమతిస్తాయి. పదవీ విరమణ ద్వారా వచ్చే స్థిర ఆదాయంపై ఆధారపడే సీనియర్ సిటిజన్లు తమ సాధారణ ఖర్చు అవసరాలను తీర్చుకోవడానికి క్రెడిట్ కార్డును ఉపయోగించవచ్చు. గడువు తేదీకి ముందే బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవచ్చు. అందువల్ల, సీనియర్లు తమ పెన్షన్ ఆలస్యం అయినా లేక ఖర్చులు పెరిగినా వారికి తాత్కాలికంగా కొన్ని రోజుల పాటు క్రెడిట్ కార్డులు ఆసరాగా నిలుస్తాయి.ఊహించని ఖర్చులుసీనియర్లు..తమ వద్ద నగదు లేనప్పుడు..వయసులో పెద్దవారు అవడం చేత ఎవరివద్దా చేతులు చాచలేరు. అటువంటి పరిస్థితుల్లో, క్రెడిట్ కార్డు ఉన్నప్పుడు.. దాని పరిమితికి లోబడి ఏ సమయంలోనైనా నగదు డ్రా చేసుకోవచ్చు. వృద్ధాప్యంలో కొన్ని ఖర్చులు అనివార్యం. వృద్ధులకు వైద్యపరమైన అవసరాలు ఏ సమయంలో వస్తాయో చెప్పలేం. అటువంటప్పుడు క్రెడిట్ కార్డు ఇన్‌స్టెంట్ మనీగా ఉపయోగపడుతుంది. ఇంటి మరమ్మత్తులు, అత్యవసర ప్రయాణాలు మొదలైన అనుకోని ఖర్చుల విషయంలోనూ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకుని తక్షణ అవసరాలు తీర్చుకోవచ్చు. అనేక క్రెడిట్ కార్డులు హెల్త్/వెల్‌నెస్ అవుట్‌లెట్లలో డిస్కౌంట్స్ అందిస్తాయి. సీనియర్ సిటిజన్లకు ఇలాంటి అవసరాలకు క్రెడిట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయి. తద్వారా అన్ని సమయాల్లో మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వీరికి సులభం అవుతుంది.క్రెడిట్ స్కోరు,రుణాలు ఎప్పుడు ఎవరికి అవసరం పడతాయో చెప్పలేము. రుణం పొందాలంటే మంచి క్రెడిట్ స్కోరు చాలా అవసరం. క్రెడిట్ కార్డు ఉన్నవారు బకాయి చెల్లింపులను సకాలంలో చేసినప్పుడు స్కోరును మెరుగ్గా నిర్వహించొచ్చు. దీనివల్ల సీనియర్లు, క్రెడిట్ కార్డుతో మెరుగైన స్కోరును సంపాదించొచ్చు. మంచి క్రెడిట్ స్కోరు..తక్కువ వడ్డీ రేటుతో రుణాలను పొందడానికి ఉపయోగపడుతుంది. ఆరోగ్యకరమైన క్రెడిట్ చరిత్రను నిర్మించడంలో క్రెడిట్ కార్డులు కీలక పాత్ర పోషిస్తాయి. సీనియర్లు పరిమిత క్రెడిట్ యాక్టివిటీని కలిగి ఉన్నప్పటికీ..వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగిస్తే, అది వారి క్రెడిట్ స్కోరును సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. ఇంటి %తీవఅశీజుఖఅశీఅ%(పునరుద్ధరణలు), వైద్య చికిత్సలు వంటి ప్రధాన ఖర్చుల కోసం ప్లాన్ చేసే సినియర్లు బాగా నిర్వహిస్తున్న క్రెడిట్ చరిత్ర ద్వారా మెరుగైన క్రెడిట్ ఎంపికల నుంచి ప్రయోజనం పొందొచ్చు.క్యాష్‌బ్యాక్‌లు, డిస్కౌంట్లుఅనేక యాప్‌లు, వెబ్‌సైట్లు..క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులపై క్యాష్‌బ్యాక్‌లు, తగ్గింపులను అందిస్తాయి. చాలా మంది వృద్ధులకు, పదవీ విరమణ అనేది ప్రయాణం చేయడానికి అనువైన సమయం. ఎక్కువ ప్రయాణాలు చేయాలని ప్లాన్ చేసే సీనియర్లు తమ క్రెడిట్ కార్డుల నుంచి అదనపు ప్రయోజనాలను పొందొచ్చు. విమాన టిక్కెట్ బుకింగ్స్, హోటల్ బుకింగ్స్, ఫారెక్స్ చెల్లింపులు మొదలైన వాటికి సంబంధించిన ప్రయోజనాలను అందించడానికి రూపొందించిన అనేక క్రెడిట్ కార్డులున్నాయి. సీనియర్ సిటిజన్లు అధిక రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లను పొందడంతోపాటు వారి ప్రయాణానికి సంబంధించిన డిస్కౌంట్లను పొందడానికి క్రెడిట్ కార్డులను ఉపయోగించవచ్చు. ఈ ప్రయోజనాలు..డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ చెల్లింపులపై ఉండకపోవచ్చు. సీనియర్ సిటిజన్లు తమ రోజువారీ చెల్లింపుల కోసం క్రెడిట్ కార్డును ఉపయోగించినప్పుడు విలువైన రివార్డు పాయింట్లను కూడా సంపాదించొచ్చు.ఆన్‌లైన్ షాపింగ్‌డిజిటల్ విప్లవం..ఆన్‌లైన్ షాపింగ్, బిల్లు చెల్లింపులు, అపాయింట్‌మెంట్స్‌ను, వివిధ సేవలను సులభతరం చేసింది.

ఆన్‌లైన్ షాపింగ్ అనేది యువకుల కన్నా సీనియర్లకే చాలా అవసరం. వారు తరచూ బయటకు వెళ్లకుండానే కావలసిన వస్తువులు ఇంటి వద్ద నుంచే పొందొచ్చు. క్రెడిట్ కార్డులు సీనియర్లకు ఆన్‌లైన్ లావాదేవీలను సులభతరం చేస్తాయి. విభిన్న ఉత్పత్తులు, సేవలను కనుగొనడంలో వారికి ఎంతగానో సహాయపడతాయి. ఆన్‌లైన్ షాపింగ్ వల్ల డిస్కౌంట్లు, అనేక ఇతర ఆఫర్ల నుంచి ప్రయోజనం పొందొచ్చు.భద్రత, సౌలభ్యంక్రెడిట్ కార్డులను ఉపయోగించడం వల్ల నగదును బయటకు తీసుకెళ్లనవసరం లేదు. ముఖ్యంగా, సీనియర్లకు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, ప్రయాణాలు చేసేటప్పుడు నగదును తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉంటుంది. క్రెడిట్ కార్డులు.. జేబులో డబ్బు పెట్టుకునే అవసరాన్ని తగ్గిస్తాయి. ఈ కార్డులు.. పిన్, సీవీవీ నంబర్, ఫ్రాడ్ ప్రివెన్షన్ సర్వీస్‌లు వంటి భద్రతను కలిగి ఉంటాయి. దీనివల్ల కొనుగోళ్ల సమయంలో సీనియర్లకు ఆర్థిక భద్రతనిస్తాయి. అంతేకాకుండా వారు కార్డ్ మొబైల్ యాప్‌ను ఉపయోగించి క్రెడిట్ కార్డులను ఆన్/ఆఫ్ చేయొచ్చు. ఇంకా, ప్రతి లావాదేవీ, రోజువారీ ఖర్చులపై కూడా పరిమితిని విధించవచ్చు. ప్రస్తుతం కొన్ని క్రెడిట్ కార్డులు యూపీఐ ప్లాట్‌ఫాంకు లింక్ చేయడానికి అనుమతి ఉంది. కాబట్టి, సీనియర్ సిటిజన్లు చెల్లింపులను మరింత సులభంగా చేయడానికి ఈ ఫీచర్‌ను ఉపయోగించవచ్చు.ఖర్చులు ట్రాక్ చేయొచ్చుసీనియర్ సిటిజన్లు నగదు చెల్లింపులు చేసినప్పుడల్లా వారి వయసురీత్యా ఖర్చులను గుర్తుంచుకోవడం ఇబ్బందిగా ఉంటుంది.

# గృహ పునరుద్ధరణకు ఎంత ఖర్చవుతుంది?

సొంత ఇంటిని కలిగి ఉండాలని చాలామంది కలలు కంటారు. కొంతమంది దాన్ని నిజం కూడా చేసుకుంటారు. అయితే, సొంతంగా ఇల్లు కలిగి ఉన్నప్పుడు ఆ ఇంటిపై బాధ్యతలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కొన్నిసార్లు.. చిన్న, పెద్ద మరమ్మతులు కూడా వస్తుంటాయి. ఇంటి యజమానులు ఒక గదిని పునర్నిర్మించాలనుకున్నా లేదా మొత్తం ఇంటిని పూర్తిగా పునరుద్ధరించాలని ఆలోచిస్తున్నా, ఖర్చుల గురించి స్పష్టమైన ఆలోచన కలిగి ఉండడం చాలా మంచిది. ఇంటికి ఎలాంటి మరమ్మతులు వస్తాయి? వాటికి ఖర్చులు ఎంత అవుతాయనేది తెలుసుకోవాలి. మొత్తం ఇంటిని పునర్నిర్మించే ఖర్చును నిర్ణయించడానికి వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం.ఇంటి నిర్వహణ, పునరుద్ధరణఅనేక కారణాల వల్ల ఇంటి నిర్వహణ చాలా అవసరం. ఇది ఆస్తిని సంరక్షించడమే కాకుండా ఇంటి విలువను కూడా పెంచుతుంది. చిన్న చిన్న నిర్వహణ ఖర్చులను నిర్లక్ష్యం చేయడం వల్ల చిన్న సమస్యలు కూడా పెద్ద మరమ్మతులకు దారితీసి, భవిష్యత్తులో ఖర్చులు ఎక్కువయ్యేలా చేస్తాయి. బాగా నిర్వహణలో ఉన్న ఇల్లు జీవన నాణ్యతను పెంచుతుంది. పూర్తి ఇంటి పునర్నిర్మాణంలో నిర్మాణ మార్పులు, విద్యుత్, ప్లంబింగ్ అప్‌గ్రేడ్‌లు, ప్రతి గదిని పునరుద్ధరించడం వంటివి ఉంటాయి. ప్లంబింగ్, ఎలక్ట్రికల్ సిస్టమ్స్‌ను అప్‌గ్రేడ్ చేయడం లేదా పునర్నిర్మించడం ఇంటి పునర్నిర్మాణంలో ముఖ్యమైన భాగం. ఇంటి పునర్నిర్మాణంలో కొన్ని ముఖ్యమైన ఖర్చులు కింద తెలిపిన విధంగా ఉంటాయి.ఫ్లోరింగ్: ఇంటికి ఫ్లోరింగ్ చాలా కీలకం. లామినేట్, వినైల్, గట్టి చెక్క లేదా టైల్ వంటి మెటీరియల్ ఎంపికల ఆధారంగా ఫ్లోరింగ్ ఖర్చులలో మార్పులుంటాయి. చదరపు అడుగుకు రూ.50 నుంచి రూ.200 వరకు ఫ్లోరింగ్‌కు ఖర్చవుతుంది.పెయింటింగ్: ఇంటి పునర్నిర్మాణంలో పెయింటింగ్ కొత్త అందాలను తెస్తుంది. ఇంటీరియర్ వాల్ పెయిటింగ్ ఖర్చులు.. పెయింట్ నాణ్యత, లేబర్ ఛార్జీలపై ఆధారపడి ఉంటాయి. సగటు ధరలు చదరపు అడుగుకు రూ.30 నుంచి రూ.100 వరకు ఉంటాయి. 2-3 %దీఎఖ% ఇంటి కోసం ప్రతి 5 సంవత్సరాలకు దాదాపు రూ.50-75 వేల వరకు ఖర్చవుతుంది.ప్లంబింగ్: ప్లంబింగ్ అప్‌గ్రేడ్‌లలో పైపులు లేదా ఫిక్చర్లు మార్చడం కూడా ఉండవచ్చు. సగటు ఖర్చులు చదరపు అడుగుకు రూ.60-150 మధ్య ఉంటాయి.ఎలక్ట్రికల్ వర్క్: విద్యుత్ వైరింగ్ లేదా సరిగ్గా పనిచేయని విద్యుత్ వ్యవస్థలు భద్రతాపరంగా ప్రమాదం మాత్రమే కాకుండా అధిక విద్యుత్ బిల్లులకు దారితీయవచ్చు. ఎలక్ట్రికల్ అవుట్‌లెట్స్, వైరింగ్, ఎయిర్ ఎండిషనర్లు, వాటర్ హీటర్ల వంటి ఉపకరణాలకు రెగ్యులర్ సర్వీసింగ్ తప్పనిసరి. పాత/పాడైపోయిన వైరింగ్‌ను మార్చుకోవడమే మంచిది. ఎలక్ట్రికల్ విభాగ మార్పుల్లో కొత్త అవుట్‌లెట్స్, స్విచ్‌లను రీవైరింగ్ చేయడం లేదా ఇన్‌స్టాల్ చేయడం ఉంటుంది. చదరపు అడుగుకు రూ.40-120 వరకు ఖర్చవుతుంది.ఇంటీరియర్: ప్లాస్టరింగ్, వాల్ పేపర్ లేదా ప్యానలింగ్ వంటి ఇంటీరియర్ వాల్ పునరుద్ధరణ ఖర్చు చదరపు అడగుకు రూ.40-100 వరకు అవుతుంది.వంటగది పునరుద్ధరణప్రతి ఇంటిలో వంట గది చాలా కీలకమైంది. కుటుంబంలో ప్రతి ఒక్కరూ శుభ్రమైన ఆహారాన్ని పొందేది ఇక్కడ నుంచే. కాబట్టి, దీని గురించి ప్రతి ఇంటి యజమాని ఎక్కువ దృష్టి పెట్టాల్సిందే. వంట గదిలో మార్పులు, అప్‌గ్రేడ్ చేయడంపై దృష్టి పెట్టి సౌకర్యవంతంగా తీర్చిదిద్దవచ్చు. ఈ గది పునర్నిర్మాణంలో క్యాబినెట్‌లు, కౌంటర్ టాప్‌లు, ఉపకరణాలు, గది ఫ్లోరింగ్‌ను మార్చడం ఉండొచ్చు. ఇలాంటి మార్పులు చేయడం వల్ల గది శుభ్రతతో పాటు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. వంటగది పునరుద్ధరణ సంబంధించి క్యాబినెట్స్, కౌంటర్‌టాప్స్, ఉపకరణాలు మొదలైన వాటి మెటీరియల్ ఎంపికల ఆధారంగా ఖర్చులు మారవచ్చు. చదరపు అడుగుకు రూ.500-1000 వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది.బాత్రూం పునరుద్ధరణబాత్రూం పునరుద్ధరణ కూడా ఇంటిలో ఉండే సభ్యులకు అదనపు సౌలభ్యాన్ని కలిగిస్తుంది. అవసరాలరీత్యా అనువైన కమోడ్‌ను అమర్చుకోవడం చాలా మేలు. బాత్రూంలో ఫ్లోరింగ్ చాలా కీలకమైంది. ప్రతి ఇంటిలో బాత్రూం ఫ్లోరింగ్‌లోనే ఎక్కువ రిపేర్లు వస్తుంటాయి. నీళ్లు లీకయ్యేది ఇక్కడ నుంచే జరుగుతుంది. ప్రతి 5-10 సంవత్సరాలకు ఒకసారి బాత్రూంలో ఫ్లోరింగ్‌లో రిపేర్లు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లో ఉండేవారు ఇలాంటి బాత్రూం ఫ్లోరింగ్ సమస్యల మీద అధికంగా దృష్టి పెట్టాలి. ఇలాంటి రిపేర్లను ఆలస్యం చేస్తే, మీ ఫ్లాట్ పాడవడంతో పాటు కింద ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ కూడా పాడవుతుంది. బాత్రూం ఫ్లోరింగ్ మైనర్ రిపేర్లను ఆలక్ష్యం చేస్తే స్లాబ్ కూడా దెబ్బతిని, అపార్ట్‌మెంట్ మొత్తం పాడవుతుంది. కాబట్టి, ప్రతి ఇంటి యాజమాని బాత్రూం పునరుద్ధరణ, రిపేర్ మీద ఎక్కువ దృష్టి కేంద్రికరించాలి. బాత్‌రూంలో టైలింగ్ వర్క్, ప్లంబింగ్ అప్‌గ్రేడ్‌లు కీలకమైనవి.

# సమ్మర్‌లో బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉండాలంటే..!

వేసవిలో బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవాలంటే జీవనశైలి మార్పులతో పాటు షుగర్ లెవెల్స్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తుండాలని నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహ బాధితులు వేసవిలో అధికంగా నీరు తాగుతూ డీహైడ్రేషన్ బారినపడకుండా చూసుకోవాలి.

తగినంత నీరు తీసుకుంటే అధిక షుగర్‌ను శరీరం యూరిన్ ద్వారా బయటకు పంపడంతో సరైన బ్లడ్ షుగర్ లెవెల్స్ ఉండే వెసులుబాటు కలుగుతుంది. ఇక పండ్లు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్స్ వంటి గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి.

ఇవి నిదానంగా జీర్ణమవుతూ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను క్రమబద్ధీకరిస్తాయి.



కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోకుండా మానిటర్ చేస్తుండటం కీలకం. బ్లడ్ షుగర్ లెవెల్స్ అమాంతం పెరగకుండానే తగినంత శక్తిని అందించే తృణ ధాన్యాలు, బీన్స్ వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇక సమ్మర్‌లో బ్లడ్ షుగర్ లెవెల్స్ కోసం ఈ టిప్స్ పాటించాలి..

# అద్భుత ఫలం అవకాడో.. మనకెంత మేలు చేస్తుందో తెలుసా..!

అవకాడోలో ఎన్నో రకాల విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ముఖ్యంగా ఇందులో విటమిన్-బి అధికంగా ఉంటుంది. దీనిని తినడం వల్ల ఎన్నో రకాల వ్యాధులు దూరమవుతాయి.

ఈ ఫలంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు, అధిక బరువు సమస్యతో బాధపడేవారు అవకాడోనూ రోజూవారి ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఇందులోఎక్కువగా ఉంటాయి. దీనిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదంతగ్గుతుంది.



ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరంలో నొప్పులు, వాపులను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

అవకాడోలో ఫోలేట్, పొటాషియం వంటి మూలకాలు ఎక్కువగా ఉంటాయి. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు ఇవి మేలు చేస్తాయి. పాల ఉత్పత్తిని పెంచడంలో సాయపడతాయి.

క్యాన్సర్ నివారణకు, చర్మాన్ని యవ్వనంగా ఉంచేందుకు కూడా ఈ ఫలం ఉపకరిస్తుంది.

# ఇలా చేస్తే వయసుతోపాటు వచ్చే సమస్యలు మీ దరిచేరవు!

వయసుతోపాటే వచ్చే చిన్నచిన్న సమస్యలు దీర్ఘకాలిక అనారోగ్యాన్ని తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది. అందుకే పెరుగుతున్న వయసుతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేందుకు వెచ్చించే సమయాన్ని కూడా పెంచుకోక తప్పదు. వ్యాయామంతోపాటు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వయసు కారణంగా వచ్చే వివిధ సమస్యలు దరిచేరవు.

ఆరోగ్యం కోసం, శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి చాలామంది వ్యాయామాన్ని ఆశ్రయిస్తారు. అదే సమయంలో తగిన విశ్రాంతి తీసుకోరు. అలసిన శరీరం బడలిక తీరకపోతే ఆరోగ్యం వేగంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనివల్ల రోజంతా నిస్సత్తువగా ఉంటుంది. రోగనిరోధక శక్తి కూడా క్రమంగా తగ్గుతుంది. అందుకే వ్యాయామంతోపాటు వీలైనంత మేరకు విశ్రాంతికి కూడా ప్రాధాన్యమివ్వాలి.

దూ వర్కవుట్

40 ఏండ్లు దాటాక స్త్రీలకు రకరకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వీటినుంచి బయటపడేందుకు గూగుల్ గురు ప్రవచించిన వ్యాయామాలు చేస్తుంటారు. ఇందులో ఎక్కువ భాగం గుండె ఆరోగ్యానికి సంబంధించిన ఎక్సర్‌సైజులే ఉంటాయి. అయితే అలాకాకుండా కండరాల బలాన్ని



పెంచే వ్యాయామాలపై కాస్త శ్రద్ధ పెంచుకోవాలి. లేకుంటే ఎముకలు క్రమంగా బలహీనమై అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. నిపుణుల పర్యవేక్షణలో సరైన వర్కవుట్లు చేయడం అవసరం.

యోగా, ధ్యానం

వర్కవుట్ల వల్ల కండరాలు బలపడతాయి. అదే సమయంలో శరీరం ఫ్లెక్సిబిలిటీ కోల్పోతుంది. యోగా, ధ్యానంతో ఎప్పట్లా ఫ్లెక్సిబుల్‌గా ఉంచుకోవచ్చు.

పోషకాహారం

ఎన్ని చేసినా.. సరైన పోషకాహారం తీసుకోకపోతే ఆశించిన ప్రయోజనం ఉండదు. డైట్ చార్ట్‌లో సంతులిత ఆహారం లేకపోతే అది తీవ్ర సమస్యలకు దారి తీయొచ్చు. క్రాష్ డైట్, ప్రాసెస్ చేసిన ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి. ప్రొటీన్లు, విటమిన్లు తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. అన్నిటికంటే ముఖ్యంగా శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి.

# టైట్ చేయకండి.. వాటిని అతిగా వాడితే ఆరోగ్య సమస్యలే..!

అందమైన శరీరాకృతి కోరుకోని అమ్మాయి ఉండదంటే అతిశయోక్తి కాదు. బాడీ మంచి షేప్‌లో ఉండే ఏ డ్రెస్ వేసినా వావ్%ౡ% అనిపించేలా కనిపిస్తాం. కానీ, ఈ కాలంలో కూర్చొని చేసే ఉద్యోగాలే ఎక్కువ. ఫలితంగా శారీరక శ్రమ తక్కువైంది. దీంతో చాలా మంది బొద్దుగానే కనిపిస్తున్నారు. ఇదే సమయంలో షేప్‌వేర్స్ వాడకం కూడా అధికమైంది. నిజంగానే ఇవి స్లిమ్ లుక్‌ను ఇస్తాయన్నది కాదనలేని విషయం! అయితే వీటిని అతిగా వాడటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు దరి చేరతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. సహజంగా షేప్‌వేర్ అనేది పొత్తి కడుపు చుట్టూ బిగుతుగా పట్టి ఉండే ఒక వస్త్రం. ఇలా టైట్‌గా ఉండటం వల్ల ఆ ప్రాంతంలో గాలి ప్రసరించదు.

ఇది కాస్తా ఈస్ట్ ఇన్‌ఫెక్షన్ పెరిగేందుకు దారి తీస్తుందట. ఈ ఫంగల్ ఇన్‌ఫెక్షన్ మూలంగా చర్మం మీద వాపు, దురద వస్తాయి. కొన్నిసార్లు రక్తప్రసరణపైనా ప్రభావం పడుతుంది. వీటిని ధరించినప్పుడు ఏర్పడే అసౌకర్యం కారణంగా చాలా మంది మహిళలు టాయిలెట్‌లను కూడా ఉపయోగించరు. ఫలితంగా మూత్ర



సంబంధిత రుగ్మతల బారిన పడే ప్రమాదం కూడా ఉందట. అంతేకాకుండా బిగుతుగా ఉండే వస్త్రాలు ధరించడం వల్ల గ్యాస్, ఉబ్బరం, తిమ్మిరి, విరేచనాలు వంటి జీర్ణ సంబంధింత సమస్యలూ తలెత్తే అవకాశం ఉంది. తరచూ వాడకం వల్ల నరాలపై ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి ఫంక్షన్ల సందర్భంలోనో, మరేదైనా ప్రత్యేక సమయంలోనో తప్ప షేప్‌వేర్‌లను ధరించకుండా ఉండటమే మంచిది.

# ఈ ఆహార పదార్థాలతో రక్తహీనతకు చెక్



శరీరంలో జీవక్రియలను వేగవంతం చేయడంతో పాటు రక్తంలో ఆక్సిజన్ సరఫరా సహా పలు శారీరక విధులు నిర్వర్తించడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఐరన్ లోపంతో రక్తహీనత బారినపడి ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఇటీవల గణనీయంగా పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. ముఖ్యంగా వేసవిలో మనం తీసుకునే ఆహారంలో ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఉండేలా చూసుకోవడంతో ఐరన్ లోపాన్ని చాలావరకూ అరికట్టవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

పాలకూరలో ఐరన్ అధికంగా ఉండటంతో రోజూ ఈ ఆకుకూరను ఆహారంలో భాగం చేసుకోవచ్చు. పాలకూరతో పాటు సిట్రస్ పండ్లు, బెల్‌పెప్పర్స్ శరీరం ఐరన్‌ను సక్రమంగా సంగ్రహించేందుకు తోడ్పడతాయి. ఇక పప్పు ధాన్యాలు ఐరన్‌తో పాటు ఫైబర్‌ను కలిగిఉండటంతో జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తాయి.

టమాటాలు, నిమ్మరసంతో పాటు సూప్స్, సలాడ్స్, సైడ్ డిష్‌గా లెంటిల్స్‌ను తీసుకోవచ్చు. ఐరన్, ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉండే శనగలను ఉడికించి తీసుకుంటే రక్తహీనతను అధిగమించవచ్చు. ఐరన్ లోపాన్ని అధిగమించే ఆహార పదార్థాలివే..

# ఈ ఆహార పదార్థాలతో మలబద్ధకానికి చెక్..!

ప్రపంచవ్యాప్తంగా ఎందరినో వేధిస్తున్న మలబద్ధకాన్ని మెరుగైన జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పుల ద్వారా నివారించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియ సజావుగా సాగని వారిలో ఈ సమస్య అధికంగా కనిపిస్తుంది. ఆరోగ్యం సమతూకం దెబ్బతింటే మలబద్ధకం బాధిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా మలబద్ధకం నుంచి సులభంగా బయటపడవచ్చని న్యూట్రిషనిస్ట్ శిఖా గుప్తా వివరించారు.

ఫైబర్‌తో కూడిన ఆహార పదార్థాలతో పాటు మెగ్నీషియం ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆమె చెప్పుకొచ్చారు. డార్క్ చాక్లెట్, నట్స్,



అధికంగా చక్కెరతో కూడిన ఆహారపదార్థాలు, సోడియం వినియోగం, అధిక శక్తితో కూడిన ఆహారపదార్థాలు తీసుకోవడం మలబద్ధకం ముప్పును పెంచుతుందని న్యూట్రిషనిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇక మలబద్ధకానికి మూల కారణాన్ని గుర్తించడం కీలకం. ప్రేవుల చెబుతున్నారు. కాన్‌స్టిపేషన్‌తో బాధపడేవారు ముఖ్యంగా సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉండే ఓట్స్, వేరుశనగ, బీన్స్, యాపిల్స్, సిట్రస్ పండ్లు, క్యారెట్స్, బార్లీ వంటి ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలి. మలం మెత్తగా తయారయ్యేలా సాల్యుబల్ ఫైబర్ ఉపకరిస్తుందని న్యూట్రిషనిస్ట్ శిఖా గుప్తా పప్పుధాన్యాలు, సీడ్స్, తృణధాన్యాలు, ఫ్యాటీ ఫిష్ వంటి ఆహారంలో మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ప్రేవుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పెరుగు, పులిసిన మజ్జిగ వంటి ప్రొ బయోటిక్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా మలబద్ధకాన్ని నివారించవచ్చని శిఖా గుప్తా తెలిపారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy